నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 18 సెప్టెంబరు 2024 పేజీలు 8





# పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

## చీపురు పట్టి శుభ్రం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. పీఎం నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో కూటమి శ్రేణులతో కలసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కేక్ కటింగ్ చేసి రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మునిసిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని జండా ఊపి ప్రారంభించి వారితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. చర్చి సెంటర్ వద్ద భారీ మానవహారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా చీపురు పట్టి ఆసుపత్రి పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత పట్ల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేపట్టాలన్నారు. ప్రజలు భాగస్వామ్యులై పల్లెలను, పట్టణాలను పరిశుభ్రత దిశగా నడిపించేందుకు కృషి చేయాలన్నారు. జబ్బులు బారిన పడ్డాక జాగ్రత్తపడే కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, కమీషనర్ డానియెల్ జోసఫ్, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఐవి నారాయణ, రిజ్వాన్, కరణం అరుణ, పార్వతి, తులసి, బిజేపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, టి.శ్రీనివాస్, ఇండ్ల సత్యం, జనసేన నాయకులు రహిముల్లా, ఆంజినాయుడు, మధు, వంశీ, నరేష్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎం.రమేష్ బాబు, పి.అరుణోదర్, మున్సిపల్, సచివాలయం, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గ్రీన్ ఏపిగా మార్చుదాం

## ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలి

## 'స్వచ్ఛత హి సేవా'లో మొక్కలు నాటిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. చెట్లు పెంచడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలి. జీవకోటి రాశుల మనుగడకు మొక్కలే జీవనాధారం. సహజవనరులు, అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో ఏపీని గ్రీన్ ఏపీగా మార్చుదాం, దీనికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక మొక్కను నాటాలని మంత్రి పిలుపునిచ్చారు.

# పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి: కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రకృతి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. బాపట్ల జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ అమలులో ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛతా హీ భాగీధారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి కర్మచారి సుభిక్ష కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తడి చెత్తకు కుళ్ళిపోయే స్వభావం ఉన్నందున రీసైక్లింగ్ ద్వారా ప్రకృతికి ఎంతో ఉపకరించే ఎరువుగా మార్చవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను అధికారులు సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్, ఇనుప వస్తువులు పొడి చెత్త పరిధిలోకి వస్తాయన్నారు. వాటిని సైతం రీసైక్లింగ్ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రజలంతా బాగుండాలి, ఆరోగ్యమైన సమాజం నిర్మించడానికి ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం శివకృష్ణ, డిఆర్‌డిఏ పిడి వై.పిచ్చిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



## తిండి, వసతుల్లేక అల్లాడిపోతున్నాం

### ఎమ్మెల్యే ఇంటూరి ముందు విద్యార్థుల ఏకరువు

### ఎస్సీ బాలుర హాస్టల్ తనిఖీ, సిబ్బందిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

3 లో...







## వరద సహాయక చర్యల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



బాపట్ల మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని కొల్లూరు మండలం ఆవుల వారి పాలెం రామాలయం వద్ద పశు పోషకులకు సుమారు 60 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 25 కేజీల బ్యాగు 1500 కేజీల పశువుల దానాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే రామ కృష్ణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ బావిరెడ్డి ప్రభాకర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మేకల బిజిలి బాబు లు పంపిణీ చేయడం జరిగింది.

## స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌చే శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి డి యు, జి కే వై, ఎస్ ఇ ఈ డి ఏ పి, వారి సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా బాపట్ల లో గల నైపుణ్య కళాశాల నందు ఇంటర్మీడియట్ (బై.పి.సి) లేదా డిగ్రీ, డిప్లొమా, పి.జి నందు ఫిషరీస్ సబ్జెక్టు చదివిన 18 సంవత్సరాల వయస్సు నుండీ 35 సంవత్సరాల వయస్సు లోపు నిరుద్యోగ యువతి, యువకులు అర్హులు.మరిన్ని వివరాలకు నైపుణ్య కళాశాల కోఆర్డినేటర్ ఎం. బుల్లయ్య 9346280289 టోల్ ఫ్రీ నంబర్: 9988 853335 నంబర్ల నందు సంప్రదించగలరు.రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ: 20-9-2024. 60 సీట్లు మాత్రమే పరిమితం.

**కోర్సు వివరములు:-**

1)ఆక్వాటిక్ యానిమల్ హెల్త్ ల్యాబ్ సూపర్వైజర్

2) ఆక్వాకల్చర్ టెక్నికల్ సూపర్వైజర్ కోర్సు

నందు 3 నెలలు పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడును. శిక్షణకాలం లో ఉచిత ఆహారం, వసతి కల్పించబడును. శిక్షణ పూర్తి చేసుకొన్న అభ్యర్థులకు ప్రభుత్వం సర్టిఫికేట్ ఇవ్వటం జరిగితుంది. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుంది అని బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఈ. తమ్మాజీ రావు తెలియచేశారు.ఆసక్తి గల అభ్యర్థులు నమోదు చేసుకోవలసిన రిజిస్ట్రేషన్ లింక్ : https://tinyurl.com/2529mpp7 నైపుణ్య కళాశాల చిరునామా - లక్షిత బయో రిసోర్స్, మున్సిపల్ యుపి స్కూల్ ఎదురుగా, జిబిసి రోడ్డు, కొత్తపాలెం, బాపట్ల.నందు సంప్రదించగలరు.

## అక్రమ విద్యుత్ వాడకంలో 91 కేసులు నమోదు రూ 6,18 లక్షలు అపరాధ రుసుమం



నిజాంపట్నం, మేజంన్యూస్: విద్యుత్ విజిలెన్స్ విభాగం అధికారులు ఆధ్వర్యంలో నిజాంపట్నం మండలంలోని మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాపట్ల డివిజన్లోని విద్యుత్ సిబ్బంది 43 బృందాలుగా ఏర్పడి 2678 సర్వీసులు తనిఖీ చేయగా 24 0 3 గృహం, 128 వాణిజ్యం, 147 ఆక్వా సర్వీసులు తనిఖీ చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా 3 సర్వీసులు విద్యుత్ సౌర్యానికి 88 సర్వీసులు అనధికారంకంగా అదనపులోడు వాడుతున్నట్లు గుర్తించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. మొత్తం 91 కేసులు నమోదు చేసి రూ 6,18 లక్షలు అపరాధ రుసుమం విధించినట్లు అధి కారులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజ నీ ర్లు జి. ఆంజనేయులు, కె.వి. ఎల్ ఎన్ మూర్తి, డిప్యూ టీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్లు విజయ్ శ్రీనివాస్, పివిఆర్. మల్లి కార్జునరావు, బి. హరి ప్రసాద్, శ్రీనివాసరావు, డివి జన్ ఏఈ లు, విజిలెన్స్ ఏ ఈ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం ఇచ్చిన మొవ్వ కన్స్ట్రక్షన్స్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. బాపట్ల వాస్తవ్యులు మొవ్వ కన్స్ట్రక్షన్స్ అదినేత మొవ్వ వెంకటేశ్వర్లు వారి భార్య మొవ్వ జ్యోతిర్మయి పేరుతో తరపున వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకువచ్చి, అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కష్టాల నుండి వరద బాధితులను గట్టెక్కించే వరకు మన ప్రభుత్వం విశ్రమించబోదు. తోచిన సాయంతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా. వీరితో పాటు సాయానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుయజేశారు. ఇంకా విరాళాలు ఇవ్వదలచిన దాతలు సి.ఎం రిలీఫ్ ఫండ్ పేరిట చెక్కు రూపంలో ఇవ్వవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎలక్ట్రికల్ ఎ.ఈ పెరుగు శ్రీనివాసరావు,అంకాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సంపత్ గణపతి పరివార్ విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ క్షీర భావనారాయణ స్వామి గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంపత్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో సోమవారం ఐశ్వర్య దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.వందలాది మంది మహిళలు ఈ దీపోత్సవాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు విచ్చేసి ఐశ్వర్య దీపోత్సవాన్ని జయప్రదం చేశారు ఆయన రాకను పురస్కరించుకొని మహిళలు దీపాలతో స్వాగతం పలికారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత సంపత్ గణపతి కి తలంబ్రాలు సమర్పించి, హారతి ఇచ్చారు.నరేంద్ర వర్మ గణపతి పరివార్ వారు నిర్వహిస్తున్న లక్కీ డిప్ తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. పరివార్ కార్యకర్తలను అభినందించారు అనంతరం నరేంద్ర వర్మను కార్యకర్తలు అందరూ కలిసి వేద పఠనంతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో వరద బాధితుల సహాయ నిధికి సంపత్ గణపతి పరివార్ వారందరూ కలిసి 30, 303 రూపాయలు చెక్కు రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, సంపత్ గణపతి పరివార్ కన్వీనర్ బాబు నాగేంద్ర,బిఎస్ నారాయణ భట్, సిహెచ్ శ్రీరామ శర్మ, గూడ భట్ మామిడి రాజశేఖర్, భీమా లీలా కృష్ణ, బుద్ధరాజు వెంకట లక్ష్మి వరప్రసాద్, బూర్లె భాగ్యలక్ష్మి, భ్రమరాంబ, మామిడి పద్మజ, కొట్ర శ్రీదేవి, కూనపురెడ్డి రామ తులసమ్మ, కొమ్మినేని ఉష, సరిత, భాను, దేవాదాయ ధర్మాదాయ ఈవో దివి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఏఆర్‌టి ప్లస్ సెంటర్ నందు వైద్య పరీక్షలు ప్రారంభం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హెచ్ ఐ వి తో జీవిస్తూ ఏ ఆర్ టి మందులు వాడే ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని పరీక్షల్లో అసాధారణ స్థితి వున్నవారు సకాలంలో మందులు వాడటం ద్వారా ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా ఆరోగ్యంగా జీవించవచ్చుని బాపట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. సిద్ధార్థ తెలిపారు. గురువారం స్థానిక బాపట్ల ఏరియా ఆసుపత్రి నందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు చున్న లింక్ ఏ ఆర్ టి ప్లస్ సెంటర్ నందు బీ పీ, షుగర్, సీరం క్రియాటిన్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి పరీక్షలు, రక్త శాతం, ఇతర ఉచిత వైద్య పరీక్షలు, హెపటైటిస్ బి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ ఏ ఆర్ టి మందులు వాడే ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు షుగర్, బీ పీ వైద్య పరీక్షలు విధిగా చేయించు కోవాలి అని సూచించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పట్ల అప్రమత్తంగా వుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు స్వాములు, నాగరాజ కుమారి, బాజీ , ల్యాబ్ టెక్నీషియన్ వీరాంజనేయులు, హేమ, గ్రామ సిరి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది వెంకట్, అనిత, విహాన్ సంస్థ సిబ్బంది, వి హెచ్ ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ బాపట్ల లక్ష్యంగా ప్రణాళిక అమలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ 2024 వరకు జరిగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా బాపట్ల లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విధులలో పట్టణ, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మండల కేంద్రాలల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, వీధులలో,రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కులు,బీచ్ వద్ద వ్యర్థ పదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువులు పంపిణీ




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల జువ్వలపాలెం గ్రామంలో వరద బాధితులకు డిబిఆర్‌సి సంస్థ ద్వారా వేమూరు ఎమ్మెల్యే నక్కా చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఐదు కేజీల బియ్యం కేజీ కందిపప్పు ఐదు కేజీల గోధుమపిండి ఒక కేజీ వంట నూనె ఇల పది రకాల వస్తువులను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మాణ పూర్తి చేసుకున్న ఇల్లు గృహ ప్రవేశాల కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం సచివాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నన్నం మాణిఖ్యా రావు, అధికారులు పాల్గొన్నారు.

## నులిపురుగులు మాత్రలు పంపిణీ



బాపట్ల మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా బాపట్ల కలెక్టర్ కార్యాలయం నందు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య అల్బెండజోల్ టాబ్లెట్స్ మింగించు కార్యక్రమము ప్రారంభించారు. శాసనస భ్యులు ఇరువురు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా ఆల్బెం డజో ల్ మాత్రలు మింగించాలని కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్స్ విజయమ్మ, డిఐఓ డాక్టర్ వెంక టేశ్వర్లు, ఎన్సీ డీ నోడల్ అధికారి డాక్టర్ సౌజన్య, డీపీ ఎంవో డాక్టర్ రోహిణి రత్న శ్రీ , వైద్యా ధికారి డాక్టర్ మౌనిక ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో గురు కుల పాఠశాల అధ్యాప కులు పాల్గొన్నా రు.

## జేమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు.బాపట్ల జెమ్స్ హైస్కూల్ అదినేత ఆదెళ్ళ విజయ్ కుమార్ వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొలపాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ లీడర్ ఆంధ్రయ, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, జేమ్స్ స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే వైసిపి అల్లర్లు

### బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నీచ రాజకీయాలు మానుకోవాలి

### ప్రజాదరణ చూడలేకే గొట్టిపాటి లక్ష్మిపై విమర్శలు

### బొట్లపాలెంలో వైసిపి కార్యకర్తలతో కావాలనే అల్లర్లు

### మీడియాతో టిడిపి ముఖ్య నాయకులు, దళిత నేతలు



దర్శి, మేజర్‌న్యూస్ : టిడిపి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేకే ప్రత్యర్థి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీల మధ్య అలర్లు సృష్టిస్తూ నీచ రాజకీయాలు చేస్తున్నారని టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో రోజురోజుకు టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దుష్ప్రచారం మొదలు పెట్టారన్నారు. ఈనెల 18న ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన వస్తుందని, దానిని అడ్డుకునేందుకే బూచపల్లి ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కౌన్సిలర్ విసి రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసిపి నాయకులు కుట్రలు పొందుతున్నారన్నారు. బొట్లపాలెంలో జరిగిన ఘర్షణలను ప్రత్యక్షంగా చూసానని, కొందరు వైసీపీ కార్యకర్తలతో కావాలనే అల్లర్లను సృష్టిస్తున్నారన్నారు. టిడిపి నాయకులు కర్ణ శ్రీను మాట్లాడుతూ కేవలం పబ్లిసిటీ పొందడానికి మాత్రమే బూచేపల్లి ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇప్పటికైనా అటువంటి కుటీల ప్రయత్నాలు ఆపాలన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి గొట్టిపాటి లక్ష్మితో సాధ్యమని, అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదన్నారు. కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను బూచేపల్లి విడాలన్నారు. మహిళా నాయకురాలు మేడిశెట్టి నాగమణి మాట్లాడుతూ గొట్టిపాటి లక్ష్మిని నాన్ లోకల్ అని ఎన్నోసార్లు అన్నారని, లోకల్ అయితే ఏంటి...? నాన్ లోకల్ అయితే ఏంటి అభివృద్ధి చేసి చూపించడమే మా నాయకురాలి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇన్నాళ్లు మీరు చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కూడా సాటి మహిళ అయినా గొట్టిపాటి లక్ష్మిని విమర్శిస్తుంటే చూస్తూ ఉండడం దారుణం అన్నారు. టిడిపి నేత మారేళ్ళ, తూర్పు చౌటపాలెం ఎస్సీ కాలనీ యువకుడు నరేష్ మాట్లాడుతూ కొత్తరెడ్డిపాలెంలో ఒక చిన్న ఫ్లెక్సీ విషయంలోనే దారుణంగా చిత్రహింసలు పెట్టారని, తిరిగి మరలా మాపైనే బూచేపల్లి ఆభాండాలు వేస్తున్నారన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి, దర్శి ప్రజల సంక్షేమం కేవలం గొట్టిపాటి లక్ష్మితోనే సాధ్యమని, ఇప్పటికైనా వైసిపి నాయకులు దర్శి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# తిండి, వసతుల్లేక అల్లాడిపోతున్నాం

### ఎమ్మెల్యే ఇంటూరి ముందు విద్యార్థుల ఏకరువు

### ఎస్సీ బాలుర హాస్టల్ తనిఖీ, సిబ్బందిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆకలేస్తుంది సార్.. సరిగా అన్నం పెట్టరు, అడిగితే తిడతారు, కొడతారు, టాయిలెట్లు కడిగించేది మాచేతే, ఎండకు వానకు అల్లాడిపోతున్నాం అని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన హాస్టల్ విద్యార్థులు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎస్సీ బాలుర హాస్టల్ తనిఖీ చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్ర మంలో పాల్గొనేందుకు మంగళవారం ఎమ్మెల్యే ఉలవపాడు వచ్చారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఒక్క సారిగా చుట్టు ముట్టారు. తిండి, వసతులు సరిగా లేక అల్లాడి పోతున్నామని, ఊబికి వస్తున్న కన్నీళ్లు దిగమింగుకుంటూ ఎమ్మెల్యేతో తమ బాధ చెప్పుకున్నారు. వారు చెప్పేదంతా విన్న తర్వాత, అక్కడి నుంచి ఎమ్మెల్యే నేరుగా హాస్టల్‌కి వెళ్లి అణువణువు పరిశీలించారు. హాస్టల్‌లో చాలా రూములకు, టాయిలెట్లకు తలుపులు, కిటికీలు లేవు, వంట చేసే దగ్గర, టాయిలెట్లు మొత్తం కంపు కొడుతున్నాయి. హాస్టల్ భవనం స్లాబు పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో కనిపించింది. తమకు తిండి సరిగా పెట్టడం లేదని, ఉడికి ఉడకని అన్నం, నీళ్లచారు, పచ్చడితో సరిపెడుతున్నారని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. హాస్టల్ చుట్టూ గడ్డి పీకించడం, టాయిలెట్లు కడిగించడం, అనేక పనులు తమ చేత చేయిస్తున్నారని చెప్పారు. ఈ మధ్య అసలు టాయిలెట్లకే వెళ్ళ నీయడంలేదని, కాలకృత్యాల కోసం బయటికి వెళుతున్నామని తెలిపారు. కందుకూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తూ అప్పుడప్పుడు మాత్రమే వచ్చి పోతుంటారని విద్యార్థులు ఎమ్మెల్యేతో చెప్పారు. ఇక్కడ ఉండే వాచ్‌మెన్, ఇష్టం వచ్చి నట్టు ప్రవర్తిస్తూ తమను తిడుతూ కొడుతున్నారని విద్యార్థులు వాపోయారు. తాము పడుతున్న కష్టాలన్నీ చెప్పుకొచ్చారు. ఒక్కొక్క విద్యార్థి చెబుతున్న బాధలన్నీ ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే వాచ్ మెన్ ను పిలిచి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పిల్లలకు సరిగా ఎందుకు అన్నం పెట్టడం లేదు,వారి చేత ఎందుకు పనులు చేయిస్తున్నారు, తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో పిల్లల్ని వదిలేసి వెళితే, ఇలాగేనా చూసుకునేది, మీ పిల్లలు అయితే ఇలాగే చేస్తారా, ఏం తమాషాగా ఉందా, పైఅధికారులకు ఫిర్యాదు చేసి మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తా, ఇకనైనా పద్ధతి మార్చుకోండి, ఇంకోసారి పిల్లలను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఊరుకునేది లేదు, చర్యలు తీవ్రంగా ఉంటాయి అంటూ ఎమ్మెల్యే హెచ్చరించారు. హాస్టల్ వార్డెన్ వెంటనే తనను వచ్చి కలవాలని ఆదేశించారు. హాస్టల్‌ను ఎందుకు తనిఖీలు చేయడం లేదని మండల స్థాయి అధికారులను గట్టిగా ప్రశ్నించారు. హాస్టల్ వ్యవహారం త్వరలోనే గాడిలో పడేలా గట్టి చర్యలు తీసుకుంటానని విద్యార్థులతో ఎమ్మెల్యే చెప్పారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా గాని, మెసేజ్ గాని చేస్తే వెంటనే స్పందిస్తానంటూ తన సెల్ నెంబర్ పిల్లలకు ఇచ్చారు. త్వరలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, హాస్టల్‌కు నూతన భవనం నిర్మించేలా చేస్తానన్నారు. సమస్యలు వినడం, ప్రేమగా మాట్లాడడం,ధైర్యం చెప్పి భరోసా ఇవ్వడంతో థాంక్స్ ఎమ్మెల్యే సార్ అంటూ పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.




# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### 'స్వచ్ఛతా హీ సేవా' అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా 'స్వచ్ఛతా హీ సేవా' పేరుతో మంగళవారం ప్రకాశం భవనం నుండి మినీ స్టేడియం వరకూ నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జండా ఊపి ప్రారంభించారు. మినీ స్టేడియం వరకూ 1.8 కిలో మీటర్లు సాగిన ఈ ర్యాలీని ముందుండి ఆమె నడిపించారు. మెప్మా, పంచాయతీ రాజ్, ఒంగోలు మున్సిపాలిటీ సిబ్బంది, విద్యార్థులు సుమారు 1500 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మినీ స్టేడియంలో వీరితో మానవహారం ఏర్పాటు చేయించి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఆయా అంశాలపై ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా అక్టోబరు 1వ తేదీ వరకు 'స్వభావ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత' అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కేవలం 15 రోజులు మాత్రమే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ పరిసరాల స్వచ్ఛత అనేది మన జీవన విధానంలో విడదీయరాని భాగం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఈ.ఓ లోకేశ్వరరావు, మెప్మా పి.డి రవికుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.పి.ఓ ఉషారాణి, డిప్యూటీ డి.ఈ.ఓ సామా సుబ్బారావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

### యోగయ్య యాదవ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు, పండ్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మంగళవారం ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఒంగోలులో పాత గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు వైద్య సాల దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో మోడీ పేరు మీద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మాతా శిశు వైద్యశాలలో బాలింతలకు ప్రజలకు సిబ్బందికి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగయ్యయాదవ్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా దేశానికి మూడవ సారి ప్రధాన మంత్రిగా దాదాపు 20 సంవత్సరాల కుపైన అనేక హోదాల్లో పని చేసిన ప్రజా నాయకులు నరేంద్ర మోడి అన్నారు. ప్రతీ రోజులో 24 గంటలలో 20 గంటలు దేశ సేవలో నిమగ్నమై పని చేసే మహోన్నతమైన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. బిజెపిలో ఒక సామాన్య కార్యకర్త కూడా గొప్ప నాయకుడు అవుతాడని దానికి ఉదాహరణే నరేంద్ర మోడీ అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమ్మి నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరు ఆంజనేయులు, రాయపాటి అజయ్, మాకినేని అమర సింహ, సీతారామయ్య, గుఱ్ఱం రంగనాథ్, విజయా రావు, సత్యవతి, అరవింద, అల్లరి రామయ్య, కీలారు రవి యాదవ్, మధుయాదవ్, సంజీవ్‌కుమార్ యాదవ్, మోజే, ఆచారి కాట్రగడ్డ వాసు, పెట్లూరి ప్రసాదరావు, ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు, డేగా సురేష్, తిరుమల, కొమ్ము కల్యాణ్, వెంకటరావు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థల చేయూత మరువలేనిది: ఎమ్మెల్యే నక్కా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక లంక గ్రామాలలో వరద బాధితులకు మంగళవారం జువ్వలపాలెం లో డి.బి.ఆర్.సి సంస్థ ద్వారా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఐదు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు,ఐదు కేజీల గోధుమపిండి,ఒక కేజీ వంటనూనె, పది రకాల వంటకు ఉపయోగపడే వస్తువులను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూఇటీవల వచ్చిన వరదలకు కొల్లూరు,భట్టిప్రోలు మండలాలు పూర్తిగా నీట మునిగి తీరని నష్టం వాటిల్లిందన్నారు.గతంలో ఇలాంటి వరదలు ఎప్పుడు చూడలేదని,11 లక్షల 50వేల క్యూసెక్కులు వరదరావడం చరిత్రలో మొదటిసారన్నారు. ప్రభుత్వం ముందుగా హెచ్చరించి అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఈ వరదలు చూసి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కష్టకాలంలో ఆదుకోవటానికి ముందుకొచ్చి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేయడం అభినందనీయం మన్నారు.సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవికిరణ్, మైనేని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లపూడి వారికి ధన్యవాదాలు
### -బాపట్ల ఆర్యవైశ్య సంఘం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల వాస్తవ్యులు కోళ్లపూడి కాంతారావు సోదరుడు శ్రీరామ్ చిట్స్ ఎండి కోళ్లపూడి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన ముంపు ప్రాంత వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయల చెక్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విరాళం అందించిన సందర్భంగా కోళ్లపూడి శ్రీనివాసరావుకు బాపట్ల ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## కలెక్టర్‌ను కలిసిన డా. వేణుగోపాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా డా. వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి లభించడంతో బాపట్లకు బదిలీపై వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న డా.హనుమంతరావు ఎన్ టి ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లడంతో వేణుగోపాల్ ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## డాక్టర్ సిద్ధార్థ్ సారథ్యంలో అమెరికా డాక్టర్ సేవలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ సారథ్యంలో అమెరికా వైద్య నిపుణులు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ తేజానంద్ గౌతమ్ ములుపురి ప్రత్యేక శిబిరం ద్వారా 32 మంది రోగులకు నరాలు సంబంధించి వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్య సేవలు ఉచితంగా అందించారు. గతంలో కోవిడ్ కు ముందు ఒకసారి సందర్శించి వెళ్లారని మరలా ఇప్పుడు వచ్చి వైద్య సేవలు అందించారని తెలిపారు డా. సిద్ధార్థ్.

## బాపట్ల ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌కు విశేష స్పందన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషి.బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుని వారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. పెన్షన్‌ల కోసం వృద్ధులు,వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలకుల బాధితులే ఎక్కువ మంది తమకు న్యాయం చేయాలని రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వ యం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, ఎలక్ట్రికల్ ఏఈ పెరుగు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వృక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం

- విద్యార్థి దశ నుండే పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన పెంచాలి
- జాతీయ నులిపురుగుల నిర్మూలనలో పిల్లలకు మాత్రలను వేసిన
- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా




ఒంగోలు, మేజర్‌న్యూస్: వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం ఆవిష్కృతమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా విద్యార్థి దశ నుంచే పిల్లలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థులకు ఆమె ఆల్బెండజోల్ మాత్రలను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుంచి 19 ఏళ్లలోపు వారు 5,96,751 మంది ఉన్నారని చెప్పారు. వీరికి 2849 అంగన్వాడీలు, 2718 పాఠశాలలు, 233 కళాశాలలు, 95 ఇతర వృత్తి విద్య సంస్థలలో 1694 ఆశాలు, 894 ఏ.ఎన్.ఎం.ల ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను మంగళవారం ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎనిమిది సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు, రెండు జిల్లా ఆసుపత్రుల్లోనూ ఈ మాత్రలను అందుబాటులో ఉంచామన్నారు. మంగళవారం మాత్రలు వేసుకోలేని వారు ఉంటే ఈనెల 25వ తేదీన కచ్చితంగా మాత్రలు వేసేలా మాప్ - అప్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని పిల్లలు, టీనేజ్ వారందరికీ కచ్చితంగా ఆల్బెండజోల్ అందేలా కార్యచరణ రూపొందించమని కలెక్టర్ స్పష్టం చేశారు. నులిపురుగుల బారిన పడిన వారిలో ఆకలి మందగించి రక్తహీనత వస్తుందని, ఫలితంగా నీరసంగా ఉండి చదువుపైనా, ఇతర ఏ పని పైనా ఏకాగ్రత పెట్టలేరని ఆమె తెలిపారు. అందుకే ఆల్బెండజోల్ మాత్రలు వేయడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సురేష్ కుమార్, ఆర్.బి.ఎస్.కె. నోడల్ ఆఫీసర్ డాక్టర్ భగీరధి, డి.ఐ.ఓ. డాక్టర్ పద్మజ, డి.పి.ఎం.వో.వాణిశ్రీ, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మనీష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రెండు లక్షల విరాళం



రేపల్లె, మేజర్‌న్యూస్: మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు చెక్కు అందిస్తున్న ప్రతినిధులు వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర గౌడ సంఘం, గీతబంధు సేవా ట్రస్టు సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సచివాలయంలో గీత బంద్ సేవ ట్రస్ట్ సభ్యులు వరద బాధితుల సహాయార్థం రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు సంబంధించిన వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మలనేని గోపి లక్ష విరాళం



రేపల్లె, మేజర్‌న్యూస్: వరద బాధితుల సహాయార్థం పట్టణానికి చెందిన ముమ్మలనేని గోపి లక్ష రూపాయల చెక్కును మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు అందచేశారు. కార్యక్రమంలో పరిటాల యవసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతిలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా గల తహసిల్దార్ కార్యాలయం నందు గత 15 సం.లుగా శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి పూజా కార్యక్రమాలు గిద్దలూరు శ్రీ విరాట్ విశ్వ కర్మ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వారు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు షరాభుదత్తా చారి 'డోడ్డో జి రం గాచారి', కోడూరు చంద్ర శేఖరా చారి 'నల్ల గట్ల వీరబ్రహ్మ చారి, విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు మంగళవారం.పట్టణంలో స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం సందర్భంగా మానవహారం నిర్వహించి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించారు. చుట్టు పక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రెయిన్లలో దోమలు ప్రబలకుండా స్ప్రే, బ్లిచింగ్ చల్లారు మురుగు కాలువలో పూడికతీత పనులు చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రతి నెల రెండో శనివారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలందరిని జన్మభూమి కార్యక్రమంలో భాగస్వాములను చేశారని అన్నారు. జగన్ రాష్ట్రంలో పరిశుభ్రతపై అసలు దృష్టి పెట్టలేదని విమర్శించారు. వార్డులలో ఆరోగ్య సంరక్షణ సేవలు, బ్లీచింగ్, దోమల నివారణ, మందుల పిచికారీ, డంప్‌ల తొలగింపు, మొక్కల పెంపకం, పార్క్‌లను శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. విద్యుత్, నీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పురపాలక సిబ్బంది తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి వేడుకలలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో, మండల రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ సభ్యులు, పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని శివసదనంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రగతి బాటలో ప్రధానమంత్రి నడిపిస్తున్నారని, నిరుపేదలైన వారికి ప్రధానమంత్రి యోజన క్రింద పక్క నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా అదేవిధంగా గిరిజనులైన జన్మన్ ప్రోగ్రాం ద్వారా రోడ్లు నివాస గృహాలు మంచినీటి వసతి మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రధానమంత్రి మోడీకి సాటిలేరన్నారు. నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు రోగులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ వైద్యులు అరుణ్ కుమార్, డాక్టర్ లావణ్య, ఎర్రగొండపాలెం బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, పెద్దారవీడు బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, అంబటి అల్లు రెడ్డి, షేక్ సయ్యద్ కాసిం పీరా, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కే మాబు, కొప్పుల సుబ్బారెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సమస్యలు పరిష్కరించాలి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజిని కలిసి నూర్బాష(దూదేకుల) ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని బాజి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర నూర్బాష యువజన సంఘం అధ్యక్షుడు కేతగుడిపి సర్పంచ్, దూదేకుల పెద్ద మస్తాన్ కోరడం జరిగింది.

# పేదల సొంతింటి కల ఎన్డీయే ప్రభుత్వంతో సాకారం

### ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేదవారి సొంతింటి కలను నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం, ఉయ్యాలవాడ పంచాయతీలోని, సింగంపల్లె గ్రామంలో లబ్ధిదారుల పిఎంఏవై పక్కా గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికీ గ్రామ నాయకులు మేళాతాళాలతో పూలమాల శాలువాలు వేసి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి నివాస గృహం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గ్రహాలను అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా గృహా యజమానులకు ప్రభుత్వ ధ్రువ పత్రాలను అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, స్థానిక సర్పంచ్ జంపారపు భాస్కర్, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, చిన్న నాగిరెడ్డి, కాయల సుబ్బారావు, దాసరి విజయరాజు,





చంద్రశేఖర్, కొమ్మునూరి పాపయ్య, రమేష్, మునిస్వామి రెడ్డి, అల్లూరిస్వామి, రవి, కాంత్, వెంకీ, శేషయ్య, రంగనాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు టీడీపీ ముఖ్య నాయకులు, హౌసింగ్ అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు నియోజక వర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు మంగళవారం పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే, గ్రామం మొత్తం పరి శుభ్రంగా ఉంటుందని, పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు పారిశుధ్య నిర్వహణపై బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో వ్యాధులు పొంచి ఉంటాయని, అవి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, ఎంఈఓ శివనాగేశ్వరరావు, సర్పంచ్ నాగలక్ష్మి, కార్యదర్శి విజయమ్మ, సిడిపిఓ అరుణ, మండల టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, గ్రామ టిడిపి అధ్యక్షుడు అంచుపోగు వాసు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సన్నెబోయినప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి,పార్టీ నాయకులు చింతల సింగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావినూతల రమేష్, బడితల శివ ప్రసాద్, సాంబమూర్తి, అమ్మనబ్రోలు శివ, శ్రీహరి చిరితోటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంగులూరులో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పంగులూరు, మేజర్ న్యూస్: శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు మండల కేంద్రము పంగులూరులో మంగళవారం మండల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .పంగులూరు లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గోవిందాంబిక సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని చిత్రపటాలకు పూల మాలలు వేసి అలంకరించారు.ఈ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో విశ్వకర్మ సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచన, విశ్వకర్మ కలశ పూజ, పతాకావిష్కరణ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పూసపాటి సాంబశివరావు, మచ్చ వెంకటేశ్వర్లు, తక్కెళ్ళ పాటి రామకృష్ణ , తక్కెళ్ళ పాటి వరప్రసాద్, ప్రసాదు దంపతులు పీటలపై కూర్చొని గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని యజ్ఞం మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురికి పూడి ఓంకార శర్మ, మేడూరి శివరాం ప్రసాద్, మేడూరి నాగేశ్వరరావు, కోటపాటి శ్రీనివాసరావు, మల్లికార్జునరావు,మచ్చ చిరంజీవి, పలువురు సంఘీయులు పాల్గొన్నారు.





## మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసిన దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మర్యాదపూర్వకంగా కలిశారు. కొండపి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వ నిర్వాహం వల్ల అసంపూర్తిగా మిగిలిన అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణంతోపాటు, నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా అంతర్గత రహదారులు గుంతలమయంగా మారిన నేపథ్యంలో త్వరితగతన మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జోన్ 1 కోఆర్డినేటర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కోరారు.

## పొగాకు బోర్డు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ



కొండేపి, మేజర్‌న్యూస్: మంగళవారం పొగాకు బోర్డు ఆవరణలో "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో చేపట్టడం జరిగిందని వేలం నిర్వహణాధికారి సునీల్ కుమార్ తెలియజేశారు. అందులో భాగంగా పొగాకు బోర్డు సిబ్బంది, వ్యాపారస్తులు, రైతులు అందరూ కలిసి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిజ్ఞ చేశారు రాబోయే నెలలో అక్టోబర్ 2వ తేది గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛభారత్‌లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించడం జరిగినది. అలాగే మన పరిసరాలు పరిశుభ్రత అనే అంశం మీద వేలం నిర్వహణ అధికారి చక్కగా వివరించారు. తదుపరి పొగాకు బోర్డు ఆవరణలో మంగళవారం సాయంత్రం స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం చేపట్టడం జరిగినది. కార్యాలయం ఆవరణలో చెత్తను ఏరివేయటం, అలాగే ఆఫీసు రూముల్లోనే పాత ఫైల్లను శుభ్రం చేయడం జరిగిందన్నారు.



## విద్యార్థులకు నులుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కొలలపూడి గ్రామంలో జాతీయ నులుపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హైస్కూలు నందు సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ విద్యార్థులకు మాత్రలు పంపణి చేశారు. ఆల్బెండోజోల్ మాత్రలు ఏ.యన్.యం భవానీ 545 మంది విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెడ్ మాస్టర్ రామకోటేశ్వరవు, శామ్యూల్, గాయత్రి పాల్గొన్నారు.

## 19, 20 తేదీల్లో మండల స్థాయి ఆటల పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల స్థాయి ఆటల పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక గిద్దలూరు మండల స్థాయి ఆటల పోటీల సందర్భంగా ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశంలో చైర్మన్ బి.అనురాధ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గిద్దలూరు మండల స్థాయి ఆటల పోటీలు ఈనెల 19, 20వ తేదీలలో జరుగుతాయని మండల, నియోజకవర్గ, కోఆర్డినేటర్లు గుర్రం శోభన్ బాబు, స్వర్ణ శ్రీనివాసరెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో కోకో, కబడ్డీ,వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా, అథ్లెటిక్స్‌లలో నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి అండర్ 14 విభాగంలో పాల్గొను బాల బాలికలు 01-01-2011 తేదీన లేదా తర్వాత గాని, అండర్ 17 విభాగంలో పాల్గొను బాల బాలికలు 01-01-2008 వ తేదీన లేదా తర్వాత గాని జన్మించి ఉండాలని తెలియజేశారు. క్రీడలలో పాల్గొను క్రీడాకారుల సంబంధిత వివరాలను ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు.



## మొక్కలను నాటుదాం

### పర్యావరణాన్ని కాపాడుకుందాం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు హిందూ పాఠశాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్ అధ్యక్షతన తర్లుపాడు హిందూ పాఠశాలలో ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీయం పిచ్చయ్య,మొక్కలను నాటారు. ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణం కాపాడుకోవటం మనందరి బాధ్యత అని మొక్కలను నాటడం వలన మానవ మనుగడకు ప్రాణకోటి వాయువు అయిన ఆక్సిజన్ లభిస్తుందని, మొక్కలను పెంచడం ద్వారా వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందరు చెట్లను పెంచి ప్రకృతి ద్వారా లభించే ఆహ్లాదకరమైన వాతావరణం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్అర్జీసి సిబ్బంది రఫీ, తిరపతయ్య, ఉపాధ్యాయులు కృష్ణవేణి, జ్యోతి, సిసి సాయి, తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఆర్‌సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బిజెపి నాయకులు డాక్టర్ ఏలూరి కూకట్ పల్లిలోని రాజేశ్వరి వృద్ధుల ఆశ్రమంలో వయో వృద్ధులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. మోడీ పాలన పట్ల ముఖ్యంగా యువతి, యువకులు ఆకర్షితులవుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ రెడ్డి, ఐస్‌క్రీమ్ అధినేత ఎస్.వెంకట రెడ్డి పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం వేడుకలు పట్టణంలోని బంగ్లారోడ్డులో అంబేద్కర బొమ్మ దగ్గర ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భాజపా అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాలేషాబాబు విరాట్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిదులుగా బాపట్ల జిల్లా ఇంచార్జ్ పులివెంకట కృష్ణారెడ్డి మరియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనంతరం ప్రతి ఒక్కరికి స్వీట్లను పంచడం జరిగింది. తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రొత్త సభ్యలను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతు వీరబ్రహ్మాచారి మరియు వాసుపల్లి నారపురెడ్డి లను పార్టీలో చేర్చి సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వ కన్వీనర్ కొండ్రగుంట శ్రీనివాసరావు, సాతులూరి భావన్నారాయణ, మంగమూరి సురేష్, దేవరపల్లి సురేష్, తమ్మన శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమంద రావు మరియు అద్దంకి పట్టణ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**బధిరుల పాఠశాలలో...**

అద్దంకి సింగరకొండ రోడ్ లో బధిరుల పాఠశాలలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలు మంగళవారం జరిగాయి . ముందుగా ఈ కార్యక్రమంలో అద్దంకి రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ చేతుల మీదుగా కేకు కటింగ్ జరిగింది. కేకు మరియు మిఠాయిలు పిల్లలకి పంచి, మోడీ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాస్ రావు మరియు



జాగర్లమూడి ఎల్లమందరావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా జనరల్ సెక్రెటరీ మండల రామకృష్ణ, అద్దంకి మండల కన్వీనర్ ఎంఎల్ సుబ్రహ్మణ్యం, యువ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కమదాన శ్రీరామ్, తమ్మన శీను పాల్గొన్నారు.

## మోడీ జన్మదిన వేడుకలలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సంధర్భంగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్‌లో భారీ కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అంతే కాకుండా మరో ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పురీ శ్రీనివాసులు, జిల్లా ఒబిసి ప్రధాన కార్యదర్శి బాదూళ్ళ రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు శివపురం రవి, కేతిగుంట్ల సుబ్బారాయుడు, ఎన్డీఏ కూటమి బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యానికి భరోసా




పొదిలి,మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యానికి భరోసా ఉంటుందని నగర పంచాయతీ కమీషనర్ పూసల శ్రీనివాసులు అన్నారు. మంగ్లవారం నగర పంచాయతీ పంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహి సేవా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ నగర పంచాయతీ కార్యాలయం వద్ద నుండి పెద్ద బస్టాండ్ మీదుగా చిన్న బస్టాండ్ వరకు సాగింది. సంధర్భంగా పరిసరాల పరిశ్రుభతపై ప్రజలకు అవగాహన కలిగించారు.అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాష, శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు,ఏఇ భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్, ఏఎన్ఎంలు,సచివాలయ సిబ్బంది,నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**మల్లవరం గ్రామంలో ....**

మండలంలోని మల్లవరం గ్రామంలో మంగ్లవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా అధికారులు గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డిబోయిన సుబ్బయ్య,రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ మల్లవరం వెంకట్రావ్,ఇవోఆర్డీ సాయి శివ రావు,పంచాయతీ సెక్రటరి గోపి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లిలో స్వచ్ఛత శుభ్రతపై అవగాహన




హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సొంత గ్రామమైన తిమ్మా రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయబడిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ సచివాలయ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొని మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛత శుభ్రత అవగాహన కల్పిస్తుంది. వీధులలో తిరుగుతూ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని మురుగు కాలవలు, రోడ్లు మరుగుదొడ్లు వాడకం, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వీధి లంబడి తిరగడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, విఆర్ఓ బాదుర్ల, ఈఏ అనిల్ రెడ్డి, డి.ఎ.కరిముల్లా, కె.సుమ, వెల్ఫేర్ అసిస్టెంట్ పి.నాగేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి చిన్ని తల్లి, ఎఎన్ఎమ్ కూడలి సుహాసిని, ముక్కు శ్రీనివాసులు రెడ్డి, కందుల రామిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బీజేపీ నాయకులు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి బీజేపీ నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, బీజేపీ నాయకులు జేవి నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, దూదేకుల బాదుల్లా, నరాల శ్రీనివాసరెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





పొదిలి,మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి వేడుకలు మంగ్లవారం స్థానిక విశ్వనాధపురంలోని బ్రహ్మం గారి ఆలయం, చిన్నబస్టాండ్ సెంటర్‌లో నిర్మాణంలో విశ్వకర్మ ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంధర్భంగా స్థానిక బ్రహ్మం గారి గుడి,విశ్వకర్మ నిర్మాణ ఆలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సంధర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం విశ్వకర్మ జెండాను విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామలామల్లికార్జున,రాచర్ల శేఖర్,ఈదుమూడి కోటయ్య,యద్దనపూడి వీరబ్రహ్మం, గుత్తికొండ కళ్యాణ్,వడ్లమూడి వీర నారాయణ, చంద్రశేఖరాచారి, మాసాబత్తుల గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



పొదిలి,మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ అన్నారు.మంగ్లవారం మండలంలోని కుంచేపల్లి గ్రామంలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆధ్వర్యంలో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా తల్లి కొరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా పంచాయతీలో భామి వాతావరణాన్ని సమతుల్యం చేయడం కోసం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యులై మొక్కలు నాటి వానిటి పరిరక్షించాలని కోరారు.కార్యక్రమంలోటిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్,పంచాయతీ సెక్రటరి నారాయణ,ఏపిఓ వెంకట్రావ్,ఉపాధిహామీ టిఏ ఉడుముల అచ్చిరెడ్డి,సచివాలయ సిబ్బంది,గ్రామపార్టీ అధ్యక్షులు పేరం గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య లోకంలో వెలుగు చూసిన శాసనాలు

అద్దంకి, మేజర్ న్యూస్: మార్టూరు మండలం ద్రోణాదల గ్రామంలో లభ్యమైన పలు పురాతన శాసనాలను చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మంగళవారం పరిశీలించారు. గ్రామానికి దక్షిణ దిక్కులో ఉన్న కొండపై లభించిన ఆనవాళ్లను బట్టి క్రీ.పూ 7, 6 శతాబ్దాల నాటి బృహత్ శిలాయుగపున సమాధులను గుర్తించారు. సమాధుల చుట్టూ నల్లరాళ్లను పేర్చి ఉండటాన్ని బట్టి నాటి కాలాన్ని వివరించారు. ఇలాంటివి అద్దంకి మండలం ధేనువకొండ, పేరాయపాలెం గ్రామాల్లోని కొండలపైన ఉన్నట్లు ఆయన వివరించారు. గ్రామదేవత ఆలయం శాసనం ఆధారంగా క్రీ.శ. 16వ శతాబ్దం నాటిశాలివాహనశకం నాటిదిగా గుర్తించారు. అందులోని లిపి ఆధారంగా సేవాకార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేయబడినట్లు తెలిసింది. గ్రామంలోని వీరేశ్వర స్వామి ఆలయంలో హేవళంబినామ సంవత్సరంలో కార్తీకశుద్ధ పౌర్ణమి నాడు శ్రీశైలం వెళ్లే భిక్ష భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు ఇవ్వబడిన దాన శాసనం. క్రీ.శ.14వ శతాబ్దం నాటి రామలింగేశ్వరాలయాన్ని 1960లో జీర్ణోద్ధరించారు. ఆ సందర్భంగా పాత నందీశ్వరుడి స్థానంలో కొత్తది ఏర్పాటుచేశారు. పాత నందిని పరిశీలించగా రెడ్డి రాజుల కాలం నాటి శిల్పంగా దానిని గుర్తించారు. అలాగే గ్రామంలోని సోమేశ్వరాలయంలో 1932లో జీర్ణోద్ధరణ జరిగి జీవధ్వజస్థంభం ప్రతిష్టించారు. ఊరివెలుపలగల గ్రామదేవతను 'ద్రోణాదులమ్మ'గా కొలుస్తారు కానీ



దానిని క్రీ.శ. 16వ శతాబ్దం నాటి విగ్రహంగా గుర్తించారు. ముందువైపు రాతిస్థంభంపై వరాధి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. దీన్ని బట్టి ఈ గ్రామం క్రీ.పూ. 7వ శతాబ్దం నాటికే ఈ గ్రామంలో జనసంచారం ఉన్నట్లు తెలుస్తుంది. ఈగ్రామంలో 22 ఆలయాలు ఉన్నట్లు చారిత్రక పరిశోధకులు చంద్రమౌళి వివరించారు. ఆయన వెంట గ్రామానికి చెందిన ఔత్సాహికులు పెంట్యాల రాజా, తదితరులు ఉన్నారు.



## తర్లుపాడులో స్వచ్ఛతహి కార్యక్రమం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ నరసింహులు అధ్యక్షతన స్వచ్ఛతహి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతహి నినాధాలు చేశారు ఏపీయం పిచ్చయ్య మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను శుభ్రం చేసుకోవాలని, బహిర్భుమికి పోకుండా ఇంటిలోనే పిట్లలో వెళ్లాలని, ప్రతి గ్రామంలో స్వచ్ఛతగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ వరాలు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఈపిఓఆర్డీ బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, డిజిటల్ అసిస్టెంట్ రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రాతి ముఖ మండపానికి లక్ష విరాళం

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వీరనారాయణ లక్ష రూపాయల చెక్కును సహాయ కమిషనర్ సుభద్ర కు అందజేశారు.



## పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత

**- కమిషనర్ వెంకట దాస్**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం కమిషనర్ వెంకట దాస్ ఆధ్వర్యంలో సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన వీధులను శుభ్రపరుస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతిజ్ఞ చేయించారు.



## ముప్పళ్లపాడు వాసులు వరద బాధితులకు రూ.50వేలు విరాళం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.50వేలు విరాళాలు వసూలు చేసి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డికి అందజేశారు.

## స్వచ్ఛత సేవలో ఎంపీడీవో రామచంద్రరావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత ఈ సేవ 2024 కార్యక్రమాన్ని మండలంలోని సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో సచివాలయ సిబ్బంది మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రామచంద్ర రావు, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రరావు మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత మరుగుదొడ్ల ఉపయోగము పర్యావరణ పరిరక్షణ తదితర నినాదాలు చేస్తూ అన్ని పంచాయతీల్లో ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఎంపీడీవో రామచంద్రరావు ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రభుత్వ భవనాలు పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పరిసరాలను శుభ్రం చేశారు. తడి చెత్త, పొడి చెత్తపై అధికారులు ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎఎన్‌యం నాగలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు పలు సూచనలు, సలహాలు విద్యార్థులతో పాటుగా కళాశాల సిబ్బందికి తెలియజేశారు. ప్రతిరోజు సక్రమంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలని, హ్యాండ్ వాష్ పద్ధతుల గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి చేత విద్యార్థులకు ఆల్బెండోజోల్ టాబ్లెట్స్ వేయించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు, డాక్టర్ ఎన్.శ్రీనివాసాచార్యులు, ఎస్‌కే అక్రమ్, అతిథి అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రైవర్లకి, క్లీనర్లకి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయం దగ్గర వివిధ ప్రవేట్ స్కూల్ లలో పనిచేసే డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలపై గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా చేసి అనంతరం గిద్దలూరు ఎమ్మార్వోకి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు ఏరియా ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రవేట్ స్కూళ్లలో స్కూల్ బస్సు నడుపుతున్న డ్రైవర్లు క్లీనర్లు సమస్యలు ఉన్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్‌లో పనిచేసే కార్మికులందరికీ ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన డ్రైవర్ల అందరికీ ఎలాంటి షరతులు లేకుండా వృద్ధాప్య పెన్షన్, ప్రమాద బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు నాయకులు టి.ఆవులయ్య మాట్లాడుతూ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగంలో చాలామంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని ఈ కార్మికులను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని ఈ చలానాలను రద్దు చేయాలని, ఆటోలను నిలుపుకునేందుకు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు బి.నర్సింలు, ప్రైవేట్ స్కూల్ బస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.బ్రహ్మానంద రెడ్డి, రంగస్వామి, పి.భూషణం, ఎస్కే అబ్దుల్లా పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని పెదారికట్ల, కొనకన మిట్ల ,గ్రామాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెదారికట్ల బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మాజీ సర్పంచ్ యద్దనపుడి బ్రహ్మం, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకను భక్తి శ్రద్ధతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుంట మాజీ సర్పంచ్ య ద్దనపూడి బ్రహ్మం, వై శ్రీను, ఎస్ శ్రీను,హెస్ బ్రహ్మయ్య, ఏ గురుబ్రహ్మం, ఆరికట్ల శ్రీను , తదితరులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో తాహసిల్దార్ ఏ సురేష్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికిపూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీ., జూనియర్ సహాయకులు వసంత,వీఆర్వోలు రమేషు,దిలీప్, నాగరాజు, కే రాజశేఖర్ రెడ్డి, కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లామల్లి సొసైటీ అవకతవకలపై రుణాలు, డిపాజిట్ వివరాలు తెలుసుకోవచ్చు

**విచారణాధికారి శివ చైతన్య**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పల్లామల్లి సహకార సంఘంలో సభ్యులుగా ఉండి ఋణాలు పొందిన, డిపాజిట్ చేసిన రైతులు ఈ నెల 15వ తేది నుండి 23వ తేది వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ మధ్య కాలంలో సంఘ కార్యాలయానికి వచ్చి వివరాలు సరిచూచుకోవలసినదిగా విచారణాదికారి శివ చైతన్య తెలిపారు. సంఘంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు తీసుకున్న ఋణాలుకు సంబందించి అసలు, వడ్డీ మొత్తం సక్రమముగా జమ అయినది లేనిది పరిశీలించుకోవాలన్నారు. డిపాజిట్లు, ఆర్.డి.ఖాతాదారులు అందరూ వారి యెక్క బాండ్లు, పాస్ బుక్‌లతో వచ్చి రికార్డులోని వివరాలు సరిచూసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా తేడాలు ఉంటే తె లియజేయాలని కోరారు. 23వ తేది తర్వాత ఆయా అంశాలకు సంబందించి ఎలాంటి పిర్యాదులు స్వీకరించబోమని స్పష్టం చేశారు. మరియు సంఘం యెక్క మహాజన సభ ఈ నెల 26వ తేది ఉదయం 10 గంటలకు సంఘం యెక్క ఆవరణము నందు జరుగుని తెలిపారు. కావున సంఘ సభ్యులు అందరూ ఈ మహాసజన సభను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నులిపురుగుల నివారణకు కృషి చేద్దాం

కనిగిరి, మేజర్‌న్యూస్: 1 నుంచి 19 వయసు గల పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ముక్కు కాశిరెడ్డి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వైద్య ఆరోగ్యాశాఖ, ఎఎన్ఎమ్ లక్ష్మి ఆధ్వర్యంలో పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత పాటిస్తే నులి పురుగుల వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వి.జయశ్రీ, పారా లీగల్ వాలంటీర్,ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిది అభివృద్ధి బాట వైసిపిది విధ్వంసం

**ప్రజల్లో ఉండి ప్రజల కోసం నిరంతరం పని చేయాలి - అధికారం అంటే ప్యాలెస్ కూర్చోవడం కాదు**

**డాక్టర్ లక్ష్మికి బాసటగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు**



దర్శి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరేందుకు వారధులుగా పని చేయాలని దర్శి టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు మంగళవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయన్ను కలుసుకున్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలనపై యువనేత లోకేష్ చేస్తున్న కృషిని కొనియాడారు. అదే విధంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మనది అభివృద్ధి బాట, వైసీపీ విధ్వంశాల బాట అందుకే మీరు కూడా ప్రజాసేవలో ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని తెలిపారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకొని మన కూటమి ప్రజాపాలన దర్శిలో ప్రతి ఇంటికి చేరేందుకు మీరు మన ప్రతినిధిగా పని చేయాలని ఆకాంక్షించారు. దర్శి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీలో అందరిని కలుపుకుపోవాలని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గుర్తుచేశారు. నియోజక వర్గ అభివృద్ధిపై చర్చ జరిగిందని, లోకేష్ సహకరిస్తానని హామీ ఇచ్చారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు: కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఒడిషాలోని భువనేశ్వర్‌లో విడుదల చేశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జిల్లా హౌసింగ్ అధికారి పి.శ్రీనివాసప్రసాద్, ఇతర ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్ల మంజూరు పత్రాలను, పూర్తయిన ఇళ్లకు సంబంధించిన తాళాలను వారి చేతికి కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. రమేష్, మెప్మా పిడి. రవికుమార్, డి.ఆర్.డి.ఏ. పిడి. వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




















## మధ్యాహ్నం భోజనం పరిశీలన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీలోని కె.యం.సి.ఏ, ఎలిమెంటరీ స్కూల్ కేఏఎం హైస్కూల్ నందు మధ్యాహ్న భోజనని సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం పారదర్శకంగా జరగాలని అన్నారు. పిల్లలకు భోజనాన్ని నాణ్యంగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కార్యదర్శి షకీలా మహిళ కానిస్టేబుల్ భారతి, హెచ్‌యం దిబ్బమడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఫిలిప్స్, వార్డు సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞమహోత్సవం వేద పండితుల వేద మంత్రాలు ఉచ్చరణతో యజ్ఞం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో వేద పండితులు పెద్ద దోర్నాలలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు, శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవానికి దోర్నాల మండల పరిసర ప్రాంత ప్రజలు విరివిగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమంలో ముత్తలూరి ఉమామహేశ్వరచారి దంపతులు, రంగోజీ నాగాచారి దంపతులు, కమిటీ సభ్యులు, ముత్తలూరి, శివశంకరాచారి గురిజెపల్లి శ్రీనివాసాచారి, శీలవంతుల బ్రహ్మం, బొద్దోజు, నాగేశ్వరాచారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 2023-24 సంవత్సరానికి సంబంధించి మండలంలోని గ్రామపంచాయతీలలో చేపట్టిన పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీ బృందాల సర్వేపై ఆయా గ్రామపంచాయతీలలో ఈనెల 19వతేది నుండి 23వతేది వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎపిఓ వాక్యవతి తెలిపారు. ఈసందర్భంగా 19వతేదీన ఆనికాళ్ళపల్లె, అంబవరం, అయ్యలూరివారిపల్లె, చెర్లోపల్లి, పెదరాజుపాలెం 20వతేది డిజిపేట, చింతపూడు, రెడ్డిగారికొత్తపల్లి, కె.అగ్రహారం, పుల్లగూరపల్లి, పెదగోగులపల్లె, నల్లమడుగుల 23వతేది సి.యస్.పురం, వి.బైలు, కంభంపాడు, వెంగనగుంట, కోవిలంపాడు, చెన్నపునాయునిపల్లె, రేగులచెలక, అరివేముల, బోయమడుగుల, ఉప్పలపాడు, అంబవరం కొత్తపల్లి గ్రామ పంచాయతీలలో గ్రామసభలు జరుగునని ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొనగలరని ఎపిఓ తెలిపారు.

# పేదల సొంతింటి కల సాకారం

కొమరోలు, మేజర్‌న్యూస్: నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్పు కోసమే పీఎంఏవై పథకం కింద ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం గృహాలను మంజూరు చేసిందని ఎంపీడీవో డి.నరసయ్య, తెదేపా నాయకుడు ముత్తుముల సంజీవరెడ్డిలు మంగళవారం పీఎంఏవై గృహప్రవేశ కార్యక్రమాల సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఏఇ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన గృహాలను నేడు ప్రధానమంత్రి 2.0 పీఎంఏవై స్కీం ప్రారంభం సందర్భంగా గృహప్రవేశాలు కూడా జరపమని ప్రభుత్వ అధికారులు ఆదేశించి ఉన్నందున అందులో భాగంగానే ఎడమకల్లు గ్రామంలో గృహప్రవేశాలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన



నిరుపేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చే దాని కోసమని పిఎమ్ఏవై పథకం కింద 2.0 స్కీం ద్వారా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని, కావున మండలంలోని గృహాలు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలలు నెరవేర్చడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి జానకి రామ్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి, మేజర్‌న్యూస్: పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని, ఆవిధంగా అయితే అంటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అనుసరించి స్వచ్చితా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత లక్ష్యంగా దరిశి నగరపంచాయితి పరిధిలోఈనెల 17 నుండి అక్టోబర్ 1వ తేది వరకు 15 రోజుల కాలంపాటు స్పెషల్ పారిశుద్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వహణలో భాగంగా మంగళవారం దరిశి పట్టణ పరిధిలో గల సత్రాలబజారు నందు జిల్లా పరిషత్ గరల్స్ హైస్కూలు నందు స్వచ్ఛత ప్లెడ్జ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దరిశి నగరపంచాయితి మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ స్వచ్చితా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనరు వై.మహేశ్వరరావు, మెప్మా సిబ్బంది కల్పన, సచివాలయాల సిబ్బంది, స్వయం సహాయక గ్రూపు సంఘాలు, స్కూలు ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శబాష్ తహసీల్దార్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ సేవ గుణం అభినందనియమని పలువురు అంటున్నారు. ఇటీవల విజయవాడ వరదలతో అతలాకుతలం అయ్యింది. వరదలు సృష్టించిన బీభత్సంతో ప్రజలు నిరాశ్రాయులయ్యారు. బాధితులను ఆదుకునేందుకు తహసీల్దార్ ముందుకు వచ్చారు. అనుకున్నదే తడువుగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహనా కల్పించి వారిని చైతన్య వంతులను చేసి వరద బాధితులకు బాసటగా నిలిచారు. రాజకీయాలకు అతీతంగా



ప్రజలకు అవగాహనా కల్పించి వారి వద్ద నుండి సుమారు 37 లక్షల రూపాయలు విరాళాలు సేకరించారు. ఆ విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందచేశారు. శబాష్ తహసీల్దార్ అని పలువురు శ్రావణ్ మెచ్చుకుంటున్నారు. అందులో భాగంగా నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రం బాలకృష్ణ, శ్రావణ్ కలసి అభినందనలు తెలిపారు. తహసీల్దార్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.







## గృహప్రవేశ మహోత్సవాలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో ప్రధానమంత్రి అవాస్ యోజన, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రవేశపెట్టిన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో నూతన గృహలను తహసీల్దార్ జయవర్ధన్, ఎంపీడీఓ నరసింహులు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, ఏపీయం పిచ్చయ్య, ఏపీఓ కొండయ్య, హౌసింగ్ ఎఈ నిర్మల్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, విఆర్ఓ భాస్కర్ రెడ్డి నూతన గృహలను ప్రారంభించారు.







## నూతన ఎస్సై మహేష్‌ను కలిసిన టిడిపి నేతలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల నూతన ఎస్సై వి.మహేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలతో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోడ్డ శేషాద్రి, ఒంగోలు పార్లమెంట్ టీ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, ఒంగోలు పార్లమెంట్ యస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చంటి, మండల యస్సీ సెల్ అధ్యక్షుడు కటికల దానం, గాలి తాతిరెడ్డి, కాకర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## హాజీపురంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామం పంచాయితీలోని ఎస్సీ కాలనీలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి దేవి రెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, వర్షపోగు రత్నం, దంతల సుధాకర్ పాల్గొన్నారు. హాస్పటల్ సిబ్బంది స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీ నిర్వహించి రోడ్లను శుభ్రంగా ఉంచాలని చిల్ల చెట్లను తొలగించాలని ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు తెలియపరచి అనంతరం మానవహారం చేశారు.




## గుడిపాటిపల్లిలో స్వచ్ఛతా హీ సేవా అవగాహన ర్యాలీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటి పల్లి సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గుడిపాటిపల్లి పంచాయతీ సచివాలయం వద్ద ఈఓఆర్‌డి తాతపూడి సుకుమార్ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. గుడిపాటిపల్లి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఈఓఆర్‌డి తాతపూడి సుకుమార్, సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, కార్యదర్శి షకీలా, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొగాకు వేలం కేంద్రంలో 417 కోట్ల పొగాకు కొనుగోలు

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పొగాకు వేలం కేంద్రంలో 17.9.24 మంగళవారం నాటికి 417 కోట్ల పొగాకు కొనుగోళ్లు జరిగాయని వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలియజేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోర్డు పరిధిలో 45 గ్రామాలు ఉన్నట్లు తెలియజేశారు. అందుకాను 3978 మంది రైతులు ఉండగా అందులో 2826 బ్యానర్‌లు ఉన్నట్టు తెలియజేయండి. 45 గ్రామాల్లో 25 గ్రామాలు లైట్ సాయిల్, 20 గ్రాములు బ్లాక్ సాయిల్ ఉన్నట్లు తెలియజేశారు. ఆగస్టు 28వ తేదీ నుండి బ్యానర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అక్టోబర్ 24వ తేదీ పూర్తికానున్నట్లు తెలియజేశారు. వంద రూపాయలు పెనాల్టీతో నవంబర్ 8 వరకు గడువు ఉన్నట్లు తెలియజేశారు 400 పెనాల్టీతో డిసెంబర్ వరకు గడువు ఉన్నట్లు తెలియజేశారు. ఒక్కొక్క బ్యానర్‌కి రిజిస్ట్రేషన్ ఫీజు కింద 18 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు. కొత్త బోర్డు పుస్తకానికి 50 రూపాయలు చెల్లించాలన్నారు. అదనంగా ఏవరైన డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 700 బ్యానర్‌లకి రిజిస్ట్రేషన్ పూర్తి అయినట్లు ఆయన తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం ఇచ్చిన పద్మావతి ఫెర్టిలైజర్స్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. బాపట్ల వాస్తవ్యులు పద్మావతి ఫెర్టిలైజర్స్ పెద్దబ్బాయి వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండబొట్లవారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దుల వీర కొండల రావు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఆంద్రేయ, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది




బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత ఈ సేవ 2024 లో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయము బాపట్ల నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారీ విజయమ్మ కార్యాలయ సిబ్బంది తో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కట్టుబడి ఉంటానని దీనికోసం సమయం కేటాయిస్తామని సంవత్సరానికి 100 గంటలు వారానికి రెండు గంట స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేసి పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పనికి కట్టుబడి ఉంటామని, నేను చెత్త వేసి పరిసరాలను అశుభ్రపరచను ఇతరులు అశుభ్రం పరచకుండా చూస్తామని నేను నా కుటుంబం, నా ప్రాంతము నా ఊరు, నా పని ప్రదేశం పరిశుభ్రంగా ఉంచుతాను అని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ సానిటేషన్ వర్కర్లకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని తెలియజేశారు. డి ఐ ఓ డాక్టర్ టీ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు 2 లక్షల 92 వేలు విరాళం ఇచ్చిన డిఆర్డిఎ యానిమేటర్స్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తు న్నారు. పిట్టలవాని పాలెం మండలం సమైక్య (డి.ఆర్. డి.ఎ) యానిమేటర్స్ వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 2 లక్షల 92 వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజ శా రు.

## బాపట్ల మండల సమైక్య యానిమేటర్స్ విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. బాపట్ల మండలం సమైక్య (డి.ఆర్.డి.ఎ) యానిమేటర్స్ వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 6 లక్షల 20 వేల (6,20,000) రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశనకి అందజేశారు.

## నరేంద్రమోదీ పాలనలోనే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

నగరం, మేజర్‌న్యూస్ : దేశంలో పేదవానికి లబ్దిచేకూరాలని, రైతులకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మహిళల సాధికారతకై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని, భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాంపల్లి జగన్నాధశాస్త్రి అన్నారు. మంగళవారం పిఎం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన నగరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు మండల బీజేపీ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జగన్నాధశాస్త్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మోదీ ప్రభుత్వానికి అండగావుంటూ మరింత దేశాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్ర



మంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, నాయకులు కోటపాటి కోటేశ్వరరావు, యల్లాప్రగడ సీతాపతి, చలపతిరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, శెట్టిపల్లి సాంబశివరావు, చంద్రశేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకును కట్ చేసి,ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడో పర్యాయం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య బీమాను అందించడం జరిగిందని గుర్తు చేశారు,ప్రధాని నరేంద్ర మోడీ



నేతృత్వంలో దేశం వికసిత భారత్ గా వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సాంబశివరావు,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి యల్లమాటి దాసు, రాంబాబు,వైద్యులు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారులు మురుగు కాల్వలు శుభ్రపర్చి బ్లీచింగ్ చల్లించాలి

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రహదారులు, మురుగు కాల్వలు శుభ్రపర్చి, అన్ని చోట్లా బ్లీచింగ్ చల్లించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా ఆయా పంచాయితీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఐకెపి సిబ్బందికి అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయితీలో నేడు అనగా 17వ తేదీ నుండి అక్టోబరు 2వ తేదీ వరకు పక్షోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. రాధారమణ,



స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ బి. భరత్‌బాబు, పంచాయితీ కార్యదర్శులు, ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్, ఐకెపి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండ్‌జోల్ టాబ్లెట్లతో నులిపురుగులు నివారణ

నగరం, మేజర్‌న్యూస్: చిన్నపిల్లల ప్రేగుల్లో నిల్వవున్న నులి పురుగులు ఆల్బెండ్‌జోల్ టాబ్లెట్ల వలన చనిపోయి, మలం ద్వారా బయటికి వస్తాయని, దీనితో రక్తహీనత నివారించి, పిల్లల పెరుగుదలకు దోహదపడుతుందని ధూళిపూడి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. బాబురావు అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నగరం ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు ఆల్బెండ్‌జోల్ టాబ్లెట్లు అందజేశారు. సీహెచ్‌సీ బాబురావు మాట్లాడుతూ మండల పరిధిలో 5648 మంది విద్యార్థులుండగా 5426 మందికి ఆల్బెండ్‌జోల్ టాబ్లెట్లు మింగించామని, మిగిలిన విద్యార్థులకు ఈ నెల 20వ తేదీన టాబ్లెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో



ఎంఇఓ వీరాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మనోహర్, సీహెచ్‌సీ సూపర్‌వైజర్ సత్యసులోచన, ఎంఎల్‌హెచ్‌పి కె. రాజేశ్వరి, ఎఎన్ఎం కె. విమల, ఆశా వర్కర్ టి. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించ వచ్చని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. పురపాలక సంఘంలో మంగళవారం జరిగిన స్వచ్ఛ తాహి సేవ కార్యక్ర మం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని పెట్టి పారిశుజనిర్ములకు కృషి చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటా యన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్ల అవగా హన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్



కమిషనర్ సాంబశివరావు, చైర్మన్ కట్టమంగ, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాద గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం పొందవచ్చని సీనియర్ ధ్యాన మాస్టర్ వై.శేఖర్ అన్నారు. కర్లపాలెం గణపవరం రోడ్డులోని శ్రీ గురువాణి ధ్యాన కేంద్రంలో మంగళవారం సామూహికంగా ధ్యానం నిర్వహించారు. పిరమిడ్ మాస్టర్ వై శేఖర్ ఆత్మజ్ఞానం గురించి వివరించారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పిరమిడ్ లో ధ్యానం చేయడం వల్ల 3 రేట్లు విశ్వశక్తి వస్తుందన్నారు. ఈ



కార్యక్రమంను కూనం చంద్రశేఖరరావు ,లీలా కుమారి దంపతులు నిర్వహించారు.

## 20 వ తేదీ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా

అద్దంకి, మేజర్‌న్యూస్. నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సిడాఫ్ సంయుక్తంగా ఈ నెల 20న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సాహిల్ బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాకు మాస్టర్ మైండ్స్, కళామ్ టెక్స్టైల్స్, కెఎల్ గ్రూప్ కంపెనీలు హాజరు అవుతున్నాయని తెలిపారు. 90కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జీతం విద్యార్హతను బట్టి సుమారు 10వేల నుంచి18 వేల వరకు ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్సీ,ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బీఎస్సీ (కెమిస్ట్రీ), ఎంఎస్ సీ(కెమిస్ట్రీ),1) ఎంబీఏ పీజీ విభాగాలకు చెందిన 18 నుంచి 35సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి, యువకులు తమబయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆదార్ నకలు,పాస్పోర్టు ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాల కొరకు ఫోన్ నంబర్లను (9440635677, 9542970871) సంప్రదించగలరు.

## ఘనంగా యజ్ఞ మహోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పెద్దంటమ్మ తల్లి దేవాలయంలో భగవాన్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మండలంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పూజలలో పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న సభ్యులకు తీర్థప్రసాదాలను కర్లపాలెం విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు అందిం చారు. ఈ కార్యక్రమంలో జిడుగు వెంకటేశ్వర్లు ,జిడుగు శ్రీనివాసరావు, సన్నమురి శ్రీనివాసరావు, మేడూరి సుధాకరరావు, గాంధీ, సాంబయ్య ,నూతలపాటి శ్రీనివాసరావు, జిడుగు ఆచారి పాల్గొన్నారు

## ఓజోన్ పొరను పరిరక్షించాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని శ్రీ ఏబీఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం కళాశాలలో ఓజోన్ పొర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం కెమిస్ట్రీ విభాగాధిపతి బి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీనతకు గురి చేసే వయవులైన క్లోరో ఫ్లోరో కార్బన్లు, నైట్రస్ ఆక్సైడ్ హాలో కార్బన్ల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని విద్యా ర్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కెమిస్ట్రీ లెక్చరర్లు డా.న ర్స య్య, డాక్టర్ వి వి రవీంద్ర, ఎన్ సి సి కేర్ టేకర్ బాలగురవయ్య , అధ్యా పకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: ఎంపీపీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పెద్దపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఎంపీపీ డి లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూలు పిల్లలకు నులిపురుగుల బిళ్ల లు వేశారు.లలిత కుమారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని వారు అన్నారు.పెద్దలు కనుక ఈ పిల్లల వలన కడుపులో నొప్పి రాకుండా తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం అనేక రోగ సమస్యలు తలెత్తుతాయి కనుక కనీసం ఆరు నెలలకు ఒకసారి ఈ బిళ్ళలు వేసుకుంటే మంచి ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలా, ఎమ్మెల్ హెచ్ పి ఆశ మరియు ఆశ కార్యకర్తలు స్కూల్ హెచ్చం స్టాప్ పాల్గొన్నారు.

## ఎంవిరాజుపాలెంలో అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంవిరాజుపాలెంలో వినాయక చవితి సంధర్భంగా గణేశునికి చేస్తున్న పూజలు 11 రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ,పెద్దలు ,కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో 4000 మందికి బారి అన్న సంతర్పణ కార్యక్రమంను నిర్వహించారు. బుధవారం బారిగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు తెలియజేశారు.

## ఆరోగ్యం ఉన్నత విద్యకు ఉపయోగం



రేపల్లే, మేజర్‌న్యూస్: మంచి ఆరోగ్యం విద్యార్థుల ఉన్నత విద్యకు మంచి తోడ్పాటును అందిస్తుందని ఏబీఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది కళాశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండెజోల్ టాబ్లెట్లను అందజేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కడుపులు నులిపురుగులు ఉండటం వల్ల అనారోగ్యాలు వస్తాయని తద్వారా విద్య పై ప్రభావం చూపుతుందని వైద్యుల సూచనలను సలహాలను పాటించి ప్రభుత్వం అందించే మందు బిల్లలని తప్పనిసరిగా వాడాలని కోరారు.ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ నర్సయ్య, కెమిస్ట్రీ లెక్చరర్లు బి. కోటేశ్వరరావు, డాక్టర్ వి వి రవీంద్ర, ఎన్ సి సి కేర్ టేకర్ బాలగురవయ్య , అధ్యాపకులు వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

## పౌష్టికాహార మహోత్సవాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల కేంద్రమైన కొల్లూరు లోని అంగన్వాడి సెంటర్లో మంగళవారం పౌష్టికాహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టి కాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ కొల్లూరు సెక్టర్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలకు తక్కువ ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి ఆమె తెలియ చేశారు.

# స్వచ్ఛ హి సేవాను ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ హి సేవను బాధ్యతగా నిర్వహించాలని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ హి సేవా కార్యక్రమాలలో భాగంగా కర్లపాలెం మండల కేంద్రంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీ లో పాల్గొని స్వచ్ఛ హీ సేవా(స్వచ్ఛ భారత్) వలన కలిగే ప్రయోజనాలను నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున చేపట్టి,అధికారులను ప్రజాప్రతినిధులను, ప్రజలను కూడా స్వచ్ఛ హి సేవా కార్యక్రమాల్లో భాగస్తులను చేయటం శుభ పరిణామని కొనియాడారు. ప్రభుత్వాలు, అధికారులు చేపడుతున్న ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించినప్పుడే గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ యొక్క ఉద్దేశ్యం సంపూర్ణమవుతుందని తెలియ జేశారు. గ్రామ స్థాయిలో , పట్టణ స్థాయిలలో ప్రస్తుతం పారిశుద్ధ్యం బాగుంటుందంటే అది కేవలం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతోనే సాధ్యం అయిందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టి కష్టపడుతున్న గ్రామ స్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరత్నం ఇంచార్జి ఎంపీడీఓ ఏలీషాబాబు, ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి ,సూపర్టెండెంట్ ఫైజుద్దీన్, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలిత కుమారి, గణపవరం సర్పంచ్ అంకమ్మ , బుద్దం ఎంపీటీసీ గొర్ల కమల, చింతయ పాలెం ఎంపీటీసీ రాతంశెట్టి లక్ష్మన్ వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సినీనటి కిడ్నాప్ సూత్రధారి జగన్‌ను అరెస్టు చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: హాలీవుడ్ సినీ నటి కాదంబరి కిడ్నాప్ కు సూత్రధారి జగన్ ను అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మంగళవారం భట్టిప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాదంబరి కిడ్నాప్ లో ఐపిఎస్ అధికారులు ఆంజనేయులు,కాంతి రాణా,విశాల్ గున్ని పాత్ర దారులు అని,కిడ్నాప్ సూత్రధారి అయిన పులివెందుల ఎమ్మెల్యే జగన్రెడ్డి ని అరెస్ట్ చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కిడ్నాప్ ముఠా అందరికీ సత్య శోధన పరీక్షలు చేసి, వాస్తవా లను బయట పెట్టాలని డిమాండ్ చేశా రు.జగన్ ప్రభుత్వం ఉన్న సమ యంలో కొన్ని వేల మంది మహిళ లను కిడ్నాప్ చేశారని, వాటి మీద విచారణకు ఆదేశించాలని కోరారు. సినీ నటి కిడ్నాప్ కు కర్త కర్మ క్రియ జగన్ ఒక్కడే న ని శ్రీనివాసరావు పేర్కొన్నారు.సిఎం హోదాలో మహిళలను కిడ్నాప్ చేయించడం ప్రపంచవింత అని శ్రీనివాసరావు తెలిపారు.

# పీఎం ఆవాస్ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో గృహాలను నిర్మించుకోవాలని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు మంగళవారం మండలంలోని పోటు మెరక గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిద నిర్మించిన నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం అనగాని మాట్లాడుతూ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి పక్క గృహాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అందులో భాగంగానే రేపల్లె నియోజకవర్గం లో ప్రతి ఒక్క లబ్ధిదారునికి పక్కా గృహం అందించేందుకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఎంత గానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాగితాల హనుమ, హౌసింగ్ డిఇ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులపట్ల బొలిశెట్టి ఔదార్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం లంక గ్రామాలైన పెదలంక,పెసర్లంక,చింత మోటు గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గల 60 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టేషనరీ అందించడమైనది.ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముంపు గ్రామాలకు చెందిన ఈ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం ఉపాధ్యాయునిగా ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం ముందు నం బూరు నాగభూషణరావు,పసుపులేటి శివరామ ప్రసాద్, శనగ పల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా,కల్లేపల్లి నాగవెంకట శ్రీని వాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ కుమార్,పి శేఖర్ బాబు, శ్రీనివాసరావు,వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకునే వ్యక్తి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంపులు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ముందంజలో ఉంటారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. ఆళ్లవారిపాలెం పంచాయతీ పరిధిలోని కూరేటివారిపాలెం గ్రామానికి చెందిన అచ్యుత సుందరరామయ్య కు చెందిన 5 గేదెలు విద్యుత్ షార్ట్ షార్ట్ సర్క్యులేషన్కు కు ఆదివారం పూర్తిగా కాలిపోయాయి. మంగళవారం స్థానిక నాయకులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం కనగాల క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ గ్రామ పెద్దల ద్వారా బాధితులకు అందజేసించారు. అదేవిధంగా ఆళ్లవారిపాలెం గ్రామానికి చెందిన గాజుల ఓంకార్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టు బాబురావు కూరేటి శ్యాంసుందర్ ఊరేటి అశోక రామదాసు కూరేటి శివశంకర్ రావు ఉప్పాల నాగేశ్వరావు కుప్పాల నాగరాజు పాగోలు ప్రసాద్ ఉప్పాల సాంబయ్య ఆళ్ల భాను కురేటి శివ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాంబిరెడ్డి అంత్యక్రియలకు గాదె ఆర్థిక సాయం



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని పిట్టలవానిపాలెం గ్రామ శివారులోని రెడ్ల పాలెంలో ముచ్చు సాంబిరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గాదె యువసేన దహన సంస్కారా కార్యక్రమ నిమిత్తం 10,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి, తుమ్మ శివరెడ్డి,ఆలవల అశోక్ రెడ్డి పులుగు సుబ్బారెడ్డి ఉన్నారు.

## పశుగ్రాసం అందించనున్న వెంకటరెడ్డి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల జువ్వలపాలెం ఇటీవల వరదలతో అతలాకుతలమై తీవ్రంగా ప్రజలు ఇబ్బంది పడి కనీసం పశువులకు మేత కూడా దొరకని పరిస్థితుల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరు వెంకట్ రెడ్డి దాతృత్వం చాటుకున్నారు. ఈరోజు ఆయన జన్మదిన వేడుక సందర్భంగా జువ్వలపాలెం గ్రామంలో పశువులకు మేత పంపిణీ చేశారు.

## శాతాధిక వృద్ధురాలు మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామానికి చెందిన శాతాధిక వృద్ధురాలు ఎట్రా వీర్లంకమ్మ ( 103 ) ఈ రోజు తెల్లవారుజామున మృతి చెందినది. వీరలంకమ్మకు ఇద్దరు కుమారులు ,ఒక కుమార్తె ఉన్నారు.ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డి ఆమె భౌతికకాయాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం న్యూ షరాఫ్ బజార్ చైతన్య జ్యువలరీ షాపు ముందు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడు కలు భారతీయ జనతా పార్టీ బాపట్ల పట్టణ శాఖ కార్యవర్గ నాయకుల సమ క్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, నాళ్ళం బాలు, ము వ్వల శ్రీనివాసరావు, బాబు నాగేంద్రం, బండ్రెడ్డి రజిని తదితరులు పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటం సందర్శనతో కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఎంబీబీఎస్ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రారంభం: ప్రిన్సిపల్ డా. ఏడుకొండలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఎంబీబీఎస్ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రారంభం అయిందని, ఈ మేరకు విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా ఏడుకొండల రావు తెలిపారు. ఒంగోలు కళాశాల అల్లెట్మెంట్ పొందిన వారికి మెడికల్ బోర్డ్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపడుతున్నామన్నారు. ఈ మేరకు ఆయన కౌన్సిలింగ్ తీరును పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ డా, సుధాకర్ బాబు ఉన్నారు.

## బ్రహ్మంగారి మఠంలో ఎమ్మెల్యే ఉగ్ర పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి సంధర్భంగా బ్రహ్మంగారి దేవస్థానంలో విశ్వబ్రాహ్మణులతో కలిసి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణులు చేపట్టిన ర్యాలీ ప్రారంభించి వారితో కలిసి ర్యాలీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, చింతలపూడి తిరుపాలు, వడ్లమాని నారాయణాచారి తదితరులు ఉన్నారు.

# ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం, భద్రత అత్యధిక ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ కేటగిరీల ప్రభుత్వ ఆస్పత్రుల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ఆస్పత్రుల వారీగా ఉన్న సిబ్బంది, విధుల కేటాయింపు, పారిశుద్ధ్యము, భద్రత, వివిధ పనులలో పురోగతి, హెచ్.డి. ఎస్. నిధుల లభ్యత, ఎన్.టి.ఆర్. వైద్య సేవలు లభిస్తున్న తీరు, ఎంప్యానల్మెంట్ సమస్యలు, మెడిసిన్స్-సర్జికల్స్ లభ్యత తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు. ఆస్పత్రులలో పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి.ఎం. హెచ్. ఓ సురేష్ కు



మార్, డి.సి. హెచ్.ఎస్. శేషకుమార్, రిమ్స్ టెండెంట్ దుర్గాదేవి, ఎన్.టి.ఆర్. వైద్య సేవ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ హేమంత్, డి.ఐ.ఓ.. పద్మజ, ఆర్.బి.ఎస్.కే. కో ఆర్డినేటర్ భగీరధీ, డి.పి.ఎం.ఓ. వాణిశ్రీ, అన్ని కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, ఏ.పి.ఎం.ఎస్. ఐ.డి.సి. అధి కారులు పాల్గొన్నారు.

**పోషకాహార లోపంపై ప్రత్యేక దృష్టి..:** అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలెవరూ తీవ్ర పోషకాహార లోపంతో బాధపడకూడదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఇలాంటి వారిని గుర్తించి, వయసుకు తగిరినట్టుగా ఎత్తు, బరువు ఉండేలా తగిన ఆహారం అందించాలన్నారు. ఐ.సి.డి.ఎస్. అధికారులతో మంగళవారం ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఎత్తు, బరువును లెక్కించడంలో అవసరమైతే అంగన్వాడీ వర్కర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉద్దేశపూర్వకంగా విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యవేక్షణా లోపం ఉంటే పి.డి. పి.మీ.ల పైనా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం కచ్చితంగా అందేలా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, సి.డి.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణం పదిలం: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పర్యావరణాన్ని కాపాడుతున్న చెట్టు, మన కన్నతల్లి లాంటిదని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ చెట్టు నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం క్రింద మంగళవారం ఒంగోలు నియోజక వర్గం, కరవది గ్రామంలోని పి.ఆర్.ఆర్ జిల్లా పరిషత్‌హైస్కూలులో 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్కూలు ప్రాంగణంలో ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్లిని ఎంత ప్రేమగా చూసుకుంటామో మనం నాటిన మొక్కను కూడా అంతే ప్రేమతో చూసుకోవాలని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. జిల్లా యంత్రాంగం కూడా ఈ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తామంతా మొక్కలు నాటుతామని, వాటిని జాగ్రత్తగా పెంచుతామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తోనూ, ఉపాధి పథకం కూలీలతోనూ, స్థానికులతోనూ ప్రతిజ్ఞ



చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాం గణంలో విద్యార్థులు 100 కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం స్కూలు ప్రాంగణాన్ని, విద్యార్థులకోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాగిజావను ఆమె రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. అర్జునరావు, జడ్.పి సి.ఈ.ఓ. మాధురి, డి.పి.ఓ. ఉషా రాణి, ఆర్.డి.ఓ సుబ్బారెడ్డి, ఎం.ఈ.ఓ. కిషోర్, ప్రిన్సిపాల్ పి.వి. రవికుమార్, సర్పంచ్ డి.కోటేశ్వర రావు, ఉప సర్పంచ్ పి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఉప్పుగుండూరులోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత విశ్వకర్మ చిత్రపటానికి పులమాలలువేసి అష్టోత్ర చతరస్ర నామవళితో పూజకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూజారి గిరినాధ్ శర్మ శిష్యబృందంతో అత్యంత వైభవంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలతో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో గోనుగుంట వీరబ్రహ్మచారి, కొండెపి లక్ష్మి నాగేశ్వర రావు, బ్రహ్మనందం, వీరాచారి, ప్రభాకర్, నాగకుమార్ శర్మ, మురళీ, శంకర్ పాల్గొన్నారు.



# 19న కాంగ్రెస్ అధ్యక్షునిగా షేక్ సైదా ప్రమాణ స్వీకారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆశీస్సులతో తాను ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు షేక్ సైదా తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఏఐసిసి సిడబ్ల్యుసి, పూర్వ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మస్తాన్వలి, మాజీ శాసనసభ్యులు బాపట్ల జిల్లా డిసిసి అధ్యక్షులు ఆమంచి కృష్ణమోహన్, ఏపీ సీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, నంద్యాల జిల్లా టిసిసి అధ్యక్షులు



లక్ష్మీ నరసింహ యాదవ్, ఏపీ సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు నగర కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, అలాగే రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని సైదా తెలిపారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సైదా కోరారు. 19వ తేదీ గురువారం ఉద యం 10 గంటలకు ఒంగోలు లాయర్ పేటలోని సాయిబాబా గుడి వద్ద గల టంగుటూరి ప్రకాశం పం తులు గారి విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి 11 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం సభ జరగనున్నట్లు సైదా తెలిపారు.

# నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత నెల రోజులుగా నిత్యవసరాలు ధరలు నిత్యం పెరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పప్పులు, ఉప్పులు, బియ్యం ధరలు పెరగడంతో పాటు, కూరగాయల ధరలు కూడా పెరిగాయని, గత పది రోజులుగా నూనెల ధరలు కేజీ 20 రూపాయల దాకా పెరిగాయని తెలిపారు. తక్షణమే ధరలు నియంత్రణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, 16 రకాల




నిత్యవసర వస్తువులను కేరళ తరహాలో చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని, ధరల స్థిరీకరణకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, నాయకులు కె.రాజేశ్వరి బి. పెద్ద గోవిందమ్మ పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు మండలములో అన్ని గ్రామపంచాయతీ లలో పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామాలలో నెలకొన్న చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని టిడిపి నాయకుడు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి శివ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ తాసిల్దార్ షాకీర్ పాషా పాల్గొన్నారు. నువ్వే మాట్లాడుతూ ముందుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్ డబ్ల్యూ ఎస్ ద్వారా వచ్చే త్రాగు నీటిని కలుషితం అవ్వకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కుళాయి నుండి వచ్చి నీటిని వృధా అవ్వకుండా పొదుపు చేసుకోవాలన్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే సూచనలు పాటించాలని ఆయన తెలిపారు. మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరదలు వచ్చిన ప్రాంతాలలో పర్యటస్తూ ఇంటికి కూడా వెళ్లకుండా బస్సులోనే నిద్రిస్తూ వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను నిరంతరం వారికి ఏ లోటు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని అలాగే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ అంటేనే అభివృద్ధిని అభివృద్ధి అంటే అనగానేనని ఇది రేపల్లె నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. లాంటి నాయకుడు మన నియోజకవర్గంలో ఉండటం



మనందరికీ ఒక వరమని చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పడిన బాధలు నాకు తెలుసు అని సర్పంచులు వారి పంచాయితీలలో ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదు పార్టీలకు ఖచ్చితంగా మనమంతా కలిసికట్టుగా ప్రజలకు సేవ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు మంచి పేరు తీసుకువద్దామని ఆయన కోరారు. మరో ముఖ్య అతిథి టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సభాముఖంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరియు మంల కేంద్రంలో కేంద్రంలో స్వచ్ఛతహి సేవా కార్య క్రమం పై ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లే ప్రయత్నంలో మనమంతా పార్టీలకు అతీతంగా భాగ్యస్వాములై ప్రజలకు సేవలు నిర్వహిద్దామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, టిడిపి నాయకులు నాయుడు గోపి, పీత సాయిబాబు, లంకె మీరయ్య, కన్నా మీరయ్య, కేశన బాబురావు, ఇమ్రాన్ ఖాన్, దాసరి బిక్షాలు, శీలం కోటేశ్వరరావు, నర్రా వెంకటేశ్వరరావు నర్రా సుందరయ్య, మణిదేవ్, ఎం ఈ ఓ శేష గోపాలం, ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. చేతివృత్తుల వారి ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శామ్యూల్ జార్జి కి ఘన నివాళి



మార్కాపురం, మేజర్ న్యూస్: వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యం తో జార్జి విద్యాసంస్థలు స్థాపించటం జరిగిందని, ఆ క్రమంలో బడుగు, బలహీన వర్గాలకు తమ విద్యాసంస్థల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వర్గీయ సామ్యూల్ జార్జి 18 వ వర్ధంతి ,జార్జి స్మృతి- 2024 ని పురస్కరించుకొని మార్కాపురం లోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ముందుగా జార్జి సమాధి వద్ద నివాళులు అర్పించిన సురేష్ గారు కమిషనర్ విజయలక్ష్మి అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టరు సురేష్ మాట్లాడుతూ జార్జి ఆశయ సాధనకు కృషి చేసి జార్జి విద్యాసంస్థల ద్వారా పేదలకు ఉన్నత విద్యను మరింత చేరువ చేస్తామన్నారు. ఈ క్రమంలోనే జార్జి ఇంజనీరింగ్ కళాశాల కు నాక్ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, కళాశాల ను రాబోయే సంత్సరాల్లో డీమ్డ్ యూనివర్సిటీ స్థాయి కి తీసుకు పోవడానికి కృషి చేస్తున్నామన్నారు. జార్జి విద్యాసంస్థల పై ఈ ప్రాంత ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అనంతరం కళాశాల లోనీ శామ్యూల్ జార్జి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా జయ రావు కళాశాల ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ డాక్టర్ మస్తానయ్య, పాస్టర్ ఆంద్రుస్, ఫాథర్ జాన్ అరోమ్, రెవరెండ్ యేసు దాసు, ఆర్ సి ఎం సిస్టర్స్ , దైవజనులు,వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, జార్జి సంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నులిపురుగులు మాత్రలు పంపిణీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణ దినోత్స వం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి టి.అరుణ ఉలవపాడులోని 2,4 అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మంగళవారం నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలకు 'పిఎంఏవై' తో మేలు

## సింగరకొండ పాలెం లో గృహప్రవేశానికి హాజరైన అధికారులు





అద్దంకి, మేజర్ న్యూస్: పేద మధ్యతరగతి ప్రజలు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ఎంతో మేలు సమకూరుతుందని ఎంపీడీవో దేవసేన కుమారి అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణం చేసిన సింగరకొండ పాలెం వాసి కన్నెబోయిన శ్రీనివాసరావు గృహప్రవేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో దేవసేనకుమారి, తహసిల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకేరోజు నాలుగు లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్లో ప్రధానమంత్రి స్వయంగా హాజరై ఈ గృహప్రవేశాలను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకి గృహాలను అందించటానికి ఇది 2015 లో ప్రారంభించబడిందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కిరణ్, ఆర్ఎస్ఐ శంకర్ తోపాటు తెదేపా నేతలు కరి పరమేష్,మానం మురళీమోహన్ దాస్, నాగినేని రామకృష్ణ, పెంట్యాల రామాంజనేయులు, చింతా వెంకటేశ్వరరెడ్డి, మానం వీరాంజనేయులు, శ్రీనివాసరావు, గోగులమూడి రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు.



## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి వేడుకలు మంగ్లవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.విశ్వకర్మ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి అన్నారు.కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ అరుణ,ఇన్‌చార్జ్ ఆర్ఐ కిలారి సుబ్బారావు, విఆర్వో నాగేశ్వరరావు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మర్రిచెట్లపాలెంలో విద్యుత్తు చౌర్యంపై విజిలెన్స్ తనిఖీలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని మర్రిచెట్లపాలెం సెక్షన్ నందు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు మరియు ఆపరేషన్ ఎగిక్యూటివ్ ఇంజనీర్ యస్.అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్తు చౌర్యంపై విజిలెన్స్ తనిఖీ నిర్వహించారు. మొత్తం 41 బృందాలుగా ఏర్పడి 3655 సర్వీసులపై తనిఖీ చే యటం జరిగింది. ఈ సర్వీసులలో 3 సర్వీసులు నేరుగా కరెంటు వాడుచున్నారు. ఒక సర్వీస్ మీటర్ బైపాస్ చేసినాడుతున్నారు. మరియు 13 సర్వీసులు అదనపు లోడు వాడుతున్నట్లుగా గుర్తించారు. వీటైప షుమారు రూ.4,15,000 అపరాద రుసుము విదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి డిఇఇ డి.వెంకటకృష్ణారెడ్డి, దర్శి డిఇఇ కె.పిచ్చయ్య, పొదిలి డిఇఇ కె.శ్రీనివాసరావు మరియు దర్శి డివిజన్‌లోని అందరూ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నట్లు చీమకుర్తి విద్యుత్తు శాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు తెలిపారు.



## నులిపురుగుల నివారణ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తోపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ నులిపురు గుల నివారణ మాత్రలు డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం మింగించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగులపై కలిగే నష్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై పిల్లలం దరికీ అవగాహన కల్పించారు. డి.ఎల్.డి.ఓ పద్మజ, ఎంపీడీఓ విజయ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ స్కూల్లో మొక్కలు నాటిన ఎంపిటిసి సుబ్బారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో కస్తూరిబాయి గాంధీ స్కూల్‌లో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించార.ు ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి పాల్గొని పరిసరాల పరిశుభ్రత పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తి కిషోర్ బాబు, ఎంపీడీవో లలిత, ఏపీవో వెంకటేశ్వర్లు, యుఆర్‌టిఓ షరీఫ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని, ఫీల్డ్ అసిస్టెంట్ గంట హరినాధ్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## స్వచ్ఛత హి సేవ ర్యాలీ ప్రదర్శన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన స్వచ్ఛభారత్ కింద స్వచ్ఛతా హీసేవ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హిసేవపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక సచివాలయం నుండి బస్టాండు కూడలివరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత ప్రతిఒక్కరి భాద్యత అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు తమయింటి పరిసరాలను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, జె.లక్ష్మీదేవి, కార్యదర్శి వాణి, సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.




## పెద్ద దోర్నాలలో...

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.డి.ఓ. ఎం. నాసర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్లాస్టిక్ వాడొద్దని. చెట్లు ప్రగతికి మెట్లని, ఒక్కటే మాట పరిశుభ్రత బాట అని ప్రకృతిని మనము ప్రేమిస్తే ప్రకృతి మనలను ప్రేమిస్తుందన్నారు. చెత్త వేయకు పాపము చేయకు అని, ఆరోగ్యం మన అందరి బాధ్యత అని, ఇంటింటా మరుగుదొడ్డి ఊరంతా ఆరోగ్యం అని, నీటిని పొదుపుగా వాడు నీటి కొరత నివారించు అని నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు తంగిరాల సీతారెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, గాలి తాతిరెడ్డి, నాగేళ్ల సత్యనారాయణ, ఎస్కే మంజూరు, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.



## ఘనంగా విశ్వ కర్మ జయంతి వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు దరిశి నగరపంచాయితి కార్యాలయం నందు మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమీషనరు వై.మహేశ్వరరావు చేతుల మీదగా విశ్వకర్మ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది, వ్యాపార వర్తక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పాత రిమ్స్ హాస్పిటల్ వెనుక వైపు గల బీసీ స్టడీ సర్కిల్‌లో విశ్వ కర్మ జయంతి పూజా కార్యక్రమాన్ని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అంజలి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేష్ గారు, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జగన్నాథ్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ బెన్హార్, విశ్వ బ్రాహ్మణ కార్పోరే షన్ మాజీ డైరెక్టర్ ఏలూరి కోటేశ్వరరావు తది తరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల ర్ పిఎస్ బాబు, గుళ్లాపల్లి వీర భద్ర చారి, తక్కేళ్ళ పాటి శ్రీధర్, చోడ శివ ప్రసాద్, మంచ బాబు, బ్రహ్మయ్య సిద్ధాంతి, నూతక్కి వెంకటేశ్వర్లు, రావూరి లక్ష్మయ్య, బాల సుబ్రమణ్యం తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జెడ్పీ పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలత మేరకు ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, గ్రో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా...?ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి ప్రారంభించారు. మీకు తెలుసా...? హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో గ్రో ప్రాజెక్టు మేనేజర్ షైక్. పీరు బాషా మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలి, మీకు తెలిసిన విషయాలు ఇతరులకు చెప్పటం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ ని నిర్మూలించవచ్చునని అని చెప్పటం జరిగింది. ఓఆర్ డబ్ల్యుఎస్ ఆర్. భవాని, కె. మంగ అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్టసాగులో పత్తి, కంది పైర్లు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని నాగార్జున సాగర్ ప్రధాన కాలువకు ఎగువ భాగానగల మిట్టపాలెం, రామసముద్రం, నడిగడ్డ, లేళ్లపల్లి, దువ్వలి తదితర గ్రామాల పరిధిలో భూములన్ని సాగర్ నీరు సరఫరా లేనందున రైతులు మెట్ట భూముల్లో వర్షాధార పంటలైన పత్తి, కంది, జొన్న, కొర్ర వరిగ, ఆరికలు లాంటి పంటను సాగు చేస్తారు. ఇటీవల కాలంలో రైతులు మెట్ట భూముల్లో కంది సాగులో పత్తిని కూడా సాల్లుకు మధ్యలో దూరంగా సాల్లుగా ఈ పంటలను సాగు చేస్తుంటారు వర్షాలు సకాలంలో పడి పంటలు సక్రమంగా పండితే రైతుకు పెట్టిన పెట్టుబడికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తే కందులు క్వింటాల్కు రూ.10వేలు వరకు కొనుగోలు చేస్తుంటారు. అదేవిధంగా పత్తి కూడా బాగా దిగుబడి వస్తే నాణ్యమైన పత్తిని క్వింటాల్కు ఎనిమిది వేల రూపాయలవరకు మార్కెట్లోధర పలుకుతుం దన్నారు. అందువల్ల వర్షాధార పంటల్లో దిగుబడి బాగా వస్తే రైతుకు అనుకూలమైన పంటగా పైపైర్లను సాగు చేస్తుంటారు పురుగుమందులు వాడకం కూడా తగినం తగా వాడుతుంటారు దీంతో పరిస్థితులు అనుకూ లం అయితే దిగుబడి అనుకున్నంత వచ్చి ప్రభుత్వం రైతుల కు అనుకూలమైన ధర కల్పిస్తే ఈ పంటలు సాగు చేయ డం వల్ల రైతుకు కొంత మేర అనుకూలంగా ఉండే అవ కాశం ఉందని మండలంలోని మెట్ట ప్రాంత రైతులు ఆశాభావం వ్యక్తం చేసి వర్షాధార పంటను సాగు చేస్తున్నారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆకాంక్ష మేరకు స్వచ్ఛభారత్ దిశగా నిర్వహించబడుతున్న స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డి.వి.లలిత కుమారి అన్నారు.ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు,అందరు పంచాయతీ కార్యదర్శులకు,ఇతర సచివాలయ సిబ్బందికి,వైద్య సిబ్బందికి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు.పరిసరాల పరిశుభ్రత మరియు స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకి ఒక ప్రత్యేక కార్యక్రమం చొప్పున నిర్వహించి అక్టోబర్ 2 నాటికి ఆయా గ్రామపంచాయతీలు స్వచ్ఛత గ్రామాలుగా రూపొందేలా చూడాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని కోరారు. జడ్పిటిసి టి.ఉదయ భాస్కరి మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడి మరియు వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం పట్ల బాధ్యత వహించి గ్రామంలోని గృహస్థాయిలో మహిళలకు పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఫోటోలను మరియు సమాచారాన్ని సంబంధిత వెబ్సైట్ నందు ఎప్పటికప్పుడు పొందుపరచాలని పీ యస్ లను, డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు, ఈవోపిఆర్డి టి.ఊహారాణి,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఎన్.శివకృష్ణ,ఏపీఎం జి శ్రీమన్నారాయణ, ఏపీవో శివ పార్వతి,ఎంఈఓ నీలం దేవరాజ్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫజిరున్నీసా,జె వెంకట రమణమ్మ,అందరు పంచాయతీ కార్యదర్శులు,ఇతర సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు రిజిస్ట్రేషన్ పన్నులు ఉపసంహరించుకోవాలి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్న అతిపెద్ద రంగం రవాణా రంగమని, ఆటోలు మొదలు రైలు నడిపే డ్రైవర్లు అందరూ ప్రజలకు దేశానికి సేవ చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, అటువంటి వారికి ప్రభుత్వ పాలకులు రవాణా రంగాన్ని పట్టించుకోవటం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి డ్రైవర్లకు ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని జీవో నెంబర్ 21 ద్వారా చలానాలు ,జరిమానాలు ,రిజిస్ట్రేషన్ చార్జీలు లేటు జరిమాణాలు భారీగా పెంచడమే కాకుండా త్రైమాసిక పన్ను అదనంగా 25 శాతం పెంచడం వలన రవాణా రంగంపై వేలకోట్లు భారం పడిందని, క్రమేణ కార్పొరేట్ చేతుల్లోకి పోతుందని ఈ ప్రమాదం నుండి రక్షించుకోవటానికి రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లోవెలిగండ్ల మండలసిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య మంగళవారం ఆటో వర్కర్స్‌తో పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భారత్ న్యాయ సంహిత చట్టంలో ఉన్న 106(1)(2 )సెక్షన్లు రద్దు చేయాలని, రవాణా కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన డ్రైవర్లకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని ,జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గించాలని, పెట్రోల్ ,డీజిల్ చార్జీలు తగ్గించాలన్నారు. డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సేలం శ్రీనివాసులు రెడ్డి, వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ అహరోనుకి ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ తిరుపాలు, కే.బారహిమాం, సాల్మన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైజ్‌లో ముగిసిన పిసిబి డిజైన్ వర్క్‌షాప్



ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలోని వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులకు 'పిసిబి డిజైన్' పై రెండు రోజుల వర్క్ షాప్ మంగళవారంతో ముగిసిందని ఆ కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నరేష్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్సీ సర్వీస్ డైరెక్టర్ ఎస్.వి.నరేష్, వారి సిబ్బంది కళాశాలకు విచ్చేసి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో కీలక అంశమైన పిసిబిలను ఎలా తయారుచేయాలి, వాటి అభివృద్ధి చేయడానికి, అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని విద్యార్థులకు ఈ వర్క్ షాప్ ద్వారా అందించడము జరిగిందని చైర్మన్ ఇస్కాల చినరంగమన్నారు తెలిపారు. శిక్షణ వ్యవధిలో విద్యార్థులు ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాసంలో చురుకుగా నిమగ్నమై పిసిబి డిజైన్‌పై శిక్షణ పొందారు. విద్యార్థులకు యూనివర్సిటీ సిలబస్‌తో పాటు ఇలాంటి వర్క్ షాప్‌లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐడీ ఎస్.వి.రవి కుమార్, ప్రొఫెసర్ ఎస్ చంద్రశేఖర్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# హిందూ మతాన్ని పరిరక్షించడమే మా లక్ష్యం: శ్రీనివాసరావు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: హిందూ మతాన్ని పరిరక్షించడమే మా లక్ష్యం అని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కాబడిన విస్సాం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. గుళ్ళ పల్లి నూకాలమ్మ దేవస్థానం ఆవరణలో మంగళవారం బాపట్ల జిల్లా కోఆర్డినేటర్ గూడవల్లి కుటుంబరావు ఆధ్వర్యంలో జరిగిన విశ్వవిందు పరిషత్ సమావేశంలో చెరుకుపల్లి గ్రామానికి చెందిన విస్సాం శెట్టి శ్రీనివాసరావును చెరుకుపల్లి మండల అధ్యక్షులుగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు మతమార్పిడి జరగకుండా చూడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చిన్నపిల్లల నుండే హిందుత్వం గురించి తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ మరియు విశ్వహి ందూ పరిషత్ తరపున అన్ని గ్రామాల్లో రామ మందిరాలు నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమ ంలో కార్యదర్శి నూతలపాటి భాను సమరసత సేవ ఫౌం డేషన్ కార్యదర్శి పొన్నపల్లి సత్యనా రాయణ చింతల మురళీకృష్ణ రామకృష్ణ మందపాకల గురులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు అవగాహన




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛత హిసేవపై అవగాహన కల్పిస్తూ పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత ప్రతిఒక్కరి భాద్యత అని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు తమయింటి పరిసరాలను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని అదేవిధంగా పరిశుభ్రత ప్రతిఒక్కరి భాద్యత అని గుర్తించి అందుకు అనుగుణంగా కృషిచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సచివాలయం సిబ్బ ంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రత అందరి బాధ్యత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరా శుభ్రత అందరు బాధ్యత అని ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ అన్నారు మంగళవారం ఉదయం అల్లూరు గ్రామంలో మహాత్మా గాంధీ కనులు కన్నా పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్రత భారతవని సాధించిన లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. దేశంలో వీధులు రోడ్లు మరియు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమంలో గ్రామ సర్పంచి సూర్యనారాయణ, ఎంపీటీసీ శాంతారావు, ఉపసర్పంచి సుబ్బారెడ్డి, కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు ముందుగా విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రెటరీ ప్రధాన ఉపాధ్యాయులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## 18వ తేదిన సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఉప్పుగుండూరు లో ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) సభ్యులకు బుధవారం సాయంత్రం 4 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ పర్సన్ ఇన్ చార్జి అసిస్టెంట్ రిజస్ట్రారు చుండూరి సతీష్ తెలిపారు ఈసమావేశంలో సహ కార సంఘం ఖనుండి అందచేసే లోన్లు ఎరువులు తదితర అంశాలపై వివరించ డం జరుగుతుందని తెలిపారు సొసైటీ సభ్యులందరు హజరు కావాలని కోరారు.

## సాగర్ నీరు రబీ సీజన్‌కు ఇచ్చేనా...

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: సాగర్ కాలువలకు పుష్కలంగా నీరు వస్తున్నా, ఈ యేడాది రబీ సీజను చీమకుర్తి ప్రాంతానికి వరి పైరు వేయడానికి, నీరు యిస్తారా లేక ఆరుతడిపంటలకు యిస్తారా అనే సందిగ్ధ అవస్థలో రైతులు ఉన్నారు. స్థానిక ఎన్.యస్.పి.అదికారులు కాలువలకు నీటి సరఫరాపై రైతులకు పూర్తి సమాచారము తెలియపరచాల్సి ఉండగా, ఇంత వరకు ఎన్.యస్.పి.అధికారుల నుండి ఎటువంటి ప్రకటన రాకపోవటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ లో నీరు పుష్కలంగా ఉండగా, రామతీర్థ జలాశయంను నీటితో పూర్తిగా నింపి చీమకుర్తి ప్రాంతానికి సాగనీరు ఇవ్వాల్సి ఉండగా, సాగర్ కాల్వ అధికారులు రైతుల అవగాహన కోసం ప్రకటన చేయాల్సి ఉంది. ఈ ప్రాంతంలోని సాగునీటి చెరువులకు పూర్తిగా నీరు ఇవ్వాల్సి ఉంది. దీనిపై ఎన్.యస్.పి. అదికారులు దృష్టి పెట్టి, నీటి సరఫరాపై పూర్తి స్థాయి ప్రకటన ఇవ్వాల్సిందిగా మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాసరావు రైతులు తదితరులు కోరుతున్నా.



## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

పొదిలి ,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ భారీ జన్మదిన కేకును బిజెపి నాయకులు, అభిమానుల సమక్షంలో కట్ చేసి పంచిపెట్టారు. నవభారత నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు ప్రజల కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆకలి చావులు ,పేదరికం, అవినీతి లేని నవభారత నిర్మాణమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని పేర్కొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం బిట్స్ కాలేజీలో పేద విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోచ నాయకులు చంద్రశేఖర్ మాకినేని ప్రతాప్ సింహ, స్రవంతి, తోట శ్రీనివాసులు, సుబ్బారావు, డి రమణారెడ్డి, భార్గవ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## భవనం బద్రీ రెడ్డికి ఘన సత్కారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని వాకింగ్ మిత్రుల ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా విద్యా శాఖ చే ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక కాబడి అక్కయ్యపాలెం ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డికి సత్కారం పొందిన సందర్భంగా చీరాల యమ్‌జిసి మార్కెట్ ప్రాంగణం లోని నేరెళ్ల సత్యం ఆఫీస్ కొత్త పేట నందు ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాస రావు, కడవకుదురు ప్రధానోపాధ్యాయులు కుర్రారామారావు పాల్గొని ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ మిత్రులు కృష్ణ మూర్తి, దండా నారాయణ రావు, నేరెళ్ల సత్యం, లక్ష్మయ్య, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివప్రసాద్, సతీష్, కొత్త శ్రీనివాస్, రుషి, శీరామ్ శ్రీనివాస్, మీర్ జాన్, సీతా రామరాజు, కుర్రా శ్రీనివాస్, సురేష్, జె.వెంకటేశ్వర్లు, కోటి మస్తాన్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో



నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవతో సంపూర్ణ స్వచ్ఛత

కొమరోలు, మేజర్‌న్యూస్: స్వచ్ఛత కీసేవ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో సంపూర్ణ స్వచ్ఛత సాధించే దిశగా ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించిందని ఎంపీడీవో డి.నరసయ్య మంగళవారం నాడు మండలంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎడమ కళ్ళు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానవహారాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ఈరోజు నుండి అక్టోబర్ రెండు వరకు రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా చేసి ప్రతి గ్రామపంచాయతీలో కార్యక్రమాలు జరిపేలా ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పాఠశాలల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద, సచివాలయాల వద్ద సిబ్బంది మానవహారాలను ఏర్పాటు చేసి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు సంజీవరెడ్డి, మండల





వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్, గురుస్వామి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, గ్రామాల ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నులు పురుగులు నివారించి పిల్లల్లో రక్తహీనత దూరం చేద్దాం

పంగులూరు, మేజర్ న్యూస్: పిల్లల్లో నులు పురుగులను నివారించి, వారిని రక్తహీనత నుంచి కాపాడుదామని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని 21 గ్రామాల్లో 14 సచివాలయాల్లో పిల్లలకు వైద్య సిబ్బంది నులు పురుగుల నివారణ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా శివ చెన్నయ్య మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లల చేత మింగించాలని చెప్పారు రక్తహీనత నుండి పిల్లలను కాపాడుకొని, వారి ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. నులిపురుగుల నుండి రక్షణ కొరకు చేతి గోళ్లను వారానికోసారి కట్టప్పతో కట్ చేసుకోవాలని, ఏదైనా తినేముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత చేతులను సభ్యులతో శుభ్రంగా



కడుక్కోవాలి అని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదని, చెప్పారు ఈ టాబ్లెట్లను ఈరోజు తీసుకొని వారికి 25వ తేదీన టాబ్లెట్స్ వేస్తామని శివ చెన్నై చెప్పారు ఈ కార్యక్రమం మండలంలోని ప్రతి పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు హరిబాబు ,రమాదేవి , హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ ఏఎన్ఎంలు జానకి, రామంజమ్మ, అన్ని గ్రామాల్లోని ఆరోగ్య కార్యకర్తలు ,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రవాణా, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ రవాణా, భవన నిర్మాణాలు వ్యవసాయ రంగం తర్వాత దేశంలో ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగాలు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను నిత్యం వారి స్వగృహాలకు ఆటోల ద్వారా సులువుగా ప్రయాణం అందిస్తావున్నారు. ఈ రంగాల్లో పనిచేసేటువంటి



కార్మికులకు ఎటువంటి భద్రతా సౌకర్యాలు లేవు. ఈ చలానాల పేరుతో కార్మికులపై అధిక భారాలు మోపుతూ జరిమానాలు విధిస్తావున్నారు. వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. రవాణా రంగ కార్మికుల భద్రతకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి పెండింగ్‌లో ఉన్న క్లయిములను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇసుకను అందుబాటులో తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన అర్జీ తహసిల్దార్‌కి ఇచ్చారు. ఈ ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, నాయకులు అద్దంకి భగత్ సింగ్, తుళ్లూరి సుబ్బారావు ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.



## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

దొనకొండ, మేజర్‌న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు దొనకొండలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థినిలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి వెంకటేశ్వర్లు, జాన్సన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశంలో గొట్టిపాటి బాబి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని నక్కబొక్కల పాడు గ్రామంలో జంధ్రాజుపల్లి ఏసుమ్మ చిన్న యోబు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా నూతన గృహం నిర్మాణం చేసుకోగా మంగళవారం అద్దంకి నియోజక వర్గ యువనాయకులు గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ)గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లినీడి గోవిందరావు, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, తెలుగు యువత ధూళిపాళ్ల హనుమంతరావు, ఎంపిడిఓ కెఎన్ఎస్ రాం బాబు హౌసింగ్ ఏఈ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు స్వాధీనపరచుకున్నట్లు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సదరు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈరైడ్‌లో పోలీసు సిబ్బందికూడా పాల్గొన్నారు.

## వరద బాధితులకు చిన్నారులు సాయం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గంగవరం హనుమంతరావు హైస్కూల్‌కు చెందిన చిన్నారులు వరద బాధితుల సహాయార్థం స్కూలు మేనేజ్మెంట్ సలహా మేరకు 50 వేల రూపాయలను సేకరించారు. వసూలు చేసిన నగదును మంగళవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌కు తన కార్యాలయంలో నగదును చిన్నారులు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు టీడీపీ నాయకులు రూ.5,65,020లు విరాళం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు అద్వర్యం మంగళ వారం సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌ని ఒంగోలులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజయవాడ వర ద బాధితులకు సహాయంగా మద్దిపాడు మండలం తెలు గుదేశం పార్టీ ద్వారా రూ.5,65,020లు నగదు సహాయంగా అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ అధ్య క్షులు, క్లస్టర్ ఇన్చార్జిస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతి

ఒంగోలు,మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాల కురా లు బొమ్మల కోటేశ్వరి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహిం చారు. తదుపరి ఉపగ్రంథపాలకురాలు మాట్లాడుతూ విశ్వాన్ని మలచిన సృష్టికర్తగా విశ్వకర్మను పూజిస్తాం, సకల కళలకు, సృజనా త్మకతకు అధినేత, మానవ మనుగడకు అవసరమైన రకరకాల వృత్తులకు ఆద్యుడు అన్నారు. ఈ కార్యక్రమ ంలో గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, డి. సందీప్, పి. ఇమ్మానుయేలు, జి.శాంసన్, టి. కృష్ణవేణి, ఎస్. అనిల్ బాబు, వై. మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవిపల్లి అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టికాహారమాస ఉత్సవాలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వారిలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలక్ష్మి స్వరాజ్యలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పద్మ రవణమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో పేస్ విద్యార్థుల ప్రతిభ



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ కళాశాల నందు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పిబిఆర్ విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ నందు జాతీయ స్థాయి క్విజ్ పోటీల నందు పోటీల్లో పాల్గొని మొదటి, తృతీయ బహుమతులను చేజిక్కించుకున్నారు. ఈ క్విజ్ పోటీల నందు జి.అశోక్ కుమార్, బి.రాజు కోటి, డి.మహేష్ నాయక్ ప్రథమ బహుమతి సాధించగా బి.పావని, ఎన్.సోనియా, ఆర్.మనీషా తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండింగ్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యత వలన ఎంతటి పోటీలోనైనా విజయం సాధించవచ్చు అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఇంకా పోటీ తత్వం పెంచుకొని అనేక చోట వారు బహుమతులు సాధించాలని చెప్పారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, ఎంబిఏ విభాగధిపతి మేరీ జోన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# క్విస్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వెంగముక్కపాలెం నందు గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిట్ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై అవగాహనా సదస్సు నిర్వహించారని కళాశాల ఫౌండర్ చైర్మన్ డా.సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా .శ్రీగాయత్రీ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కిషోర్ బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఇస్తారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రాలను వేసుకునేలా చూడాలి. లేదంటే ఆరోగ్య సమస్యలు తలెత్తి పిల్లలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు జానవి, వాణి, సీత, స్వరస్వతి, వైష్ణవి, నళిని, అధ్యాపకులు సుజాత, సుందరం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనమూర్తి పర్యవేక్షించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పంచాయితీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరము ప్రజలు సుఖశాంతులతో ఉండుటకు విశ్వక ర్మ శాంతియజ్ఞం జరుపుతున్నామని కమిటీ అధ్యక్షులు నాగప్రసన్నాంజనేయులు, ఐఎంవి ప్రసాద్ కొండముది రఘు ఆదిమూలం సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మచ్చా అనంతా చారి(బాబు) యూత్ నాయకులు కొండిపర్తి వినయ్ అమ్మ ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు, మహిళా నాయకు రాలు పద్మావతి, ముత్యాలమ్మ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక ద్వారా నంది పురస్కారాన్ని అందుకున్న వినుకొండ లింగాచారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. 350 మంది భక్తులు పాల్గొన్నారు.

# లక్షా యాభై వేల విలువైన బెంచ్‌లు బహుకరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇడుపులపాడు గ్రామంలో ఉన్న విద్యాపరిషత్తు ఉన్నత పాఠశాల కు హ్యాపీ స్కూల్ ప్రాజెక్టులో భాగంగా సుమారు రూ.1,50,000 విలువైన 45 బెంచ్‌కు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాస్తీ వెంకట మోహన్ రావు మాట్లాడుతూ రోటరీ ద్వారా చేపట్టిన ప్రాజెక్టులో విద్యార్థిని విద్యార్థులకు మూత్ర విసర్జన శాలలు, మినరల్ వాటర్ ప్లాంట్, హ్యాండ్ వాష్ కుళాయిలు మొదలైన వాటిని లోగడ యేర్పాట్లు చేశారని, వాటిని పరిశుభ్రంగా ఉపయోగించు కొని మెరుగైన విద్య ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మద్దుమాల కోటేశ్వరరావు, సెక్రటరి మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, కందిమళ్ల రవి బాబు, పి.లక్ష్మీనారాయణ, పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం పి.పావని, ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ పరిధిలో దోమల నివారణకు పంచాయతీ సర్పంచ్ చీర్లదిన్నెరాధ అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ దోమలనివారణ మందు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలోని కె.అగ్రహారం,రామాపురం గ్రామాల్లో యంత్రం ద్వారా ఫాగింగ్ చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజలతో పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ప్రజలు పచ్చదనం పరిశుభ్రతకు సహకరించాలనిన అదేవిధంగా గ్రామాల్లో రహదారుల వెంబడి మురుగునీరు నిల్వలు లేకుండా అదేవిధంగా గ్రామాలలో ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కాబట్టి దోమలు విపరీతంగా వ్యాప్తిచెం దుతాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపి ఎంపిడిఓ, ఇఒపీఆర్డీ ఆదేశాల మేరకు పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్‌పై నుండి జారిపడి వ్యక్తి మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: అపార్ట్మెంట్‌కు నీరు పడుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కనిగిరి పట్టణంలో మంగళ వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. కనిగిరి మండలం పునుగోడు గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి చెన్నారెడ్డి (65)వెన్నెల అపా ర్ట్మెంట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్‌కు నీళ్లు పెడుతూ జారి క్రిం ద పడ్డాడు. తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. మృతుని తమ్ముడు అంకిరెడ్డి పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ బాషా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్వచ్ఛత హీ సేవను విజయవంతంగా చేపట్టాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత హైసేవ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కే జలజాక్ష్మి పేర్కొ న్నారు. మంగళవారం జరుగుమల్లిలో బస్టాండ్ సమీపంలో ఈ కార్యక్రమంలో భాగంగా మానవహారం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పరిశీలన పరిశుభ్రత అభివృద్ధి పారిశుద్ధ్య కార్యక్రమం ప్రత్యేక శ్రద్ధపై ప్రత్యేకంగా ఈ కార్యక్రమం కేటాయించిన తేదీల్లో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంలో భాగం గ్రామపంచాయతీ పరిధిలో తప్పని సరిగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. స్వచ్ఛత పరుగు సైకిల్ ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యా సంస్థలు, పబ్లిక్ ప్రదేశాలలో చెట్టు నాటి కార్యక్రమాలు చేపట్టడం సమన్వ యంతో పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం లాంటి కార్యక్రమాలు ఎన్నో అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులతోపాటు పంచాయతీ కార్య దర్శులు తప్పని సరిగా ఈ కార్యక్ర మం విజయవంతం చేపట్టేందుకు సహకరించాలని ఎంపీడీవో ఈ సం దర్భంగా తెలిపారు. కేటాయి ంచిన తేదీల్లో ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి అంజలి దేవి, పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.